RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

బాసర ట్రిపుల్ ఐటిలో నేటితో దరఖాస్తులకు నేడు చివరితేదీ 2

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:63 | ఎడిటర్. బి. వెంకన్న | శనివారం,జూన్21,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

# చర్చలకు సిద్ధం

- జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
- ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
- ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- 23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
- బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
- ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, జూన్20 తెలంగాణ పత్రిక :** బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్‌ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్‌ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్‌ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవు తాయన్నా రు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా

➤ మిగతా 12వ పేజిలో..

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- ప్రతి గ్రామం పేదవారికి ఇళ్లు వచ్చేలా కృషి
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందిచిన మంత్రి వివేక్

**సిద్దిపేట, జూన్20 తెలంగాణ పత్రిక :** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ. 5లక్షలు ఇస్తోందని



➤ మిగతా 12వ పేజిలో..

## నగరంలోని పారామౌంట్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్

- వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసిన విదేశీయులు
- 18మంది అక్రమంగా ఉంటున్నట్లు గుర్తించిన పోలీసులు
- వారిని డిపోర్ట్ చేస్తామని ప్రకటించిన సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ

**హైదరాబాద్, జూన్20 తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ నగరంలోని పారామౌంట్ కాలనీలో శుక్రవారం తెల్లవారు జామున పెద్దఎత్తున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించడంతో ఉద్రిక్తత నెలకొంది. అక్రమ చట్టవ్యతిరేక కార్యకలాపాలు, విదేశీయుల అక్రమ నివాసాలపై ఆధారంగా పోలీసులు ఈ ఆపరేషన్ చేపట్టారు. సుమారు 150 మంది పోలీసులు తెల్లవారుజాము 3 గంటల సమయంలో ఈ కాలనీని చుట్టుముట్టి సోదాలు ప్రారంభించారు. లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, హెచ్ఎన్‌యూ, ఏఆర్ విభాగాలకు చెందిన పోలీసులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఈ సెర్చ్‌లో నైజీరియా, ఇథియోపియా, కెన్యా, సోమాలియా దేశాలకు చెందిన వలసదారులు పెద్దఎత్తున ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలామంది భారతదేశం వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా నివసిస్తూ ఇల్లీగల్ కార్యకలాపాల్లో భాగం అవుతున్నట్లు పోలీసుల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల్లో మొత్తం 18 మంది విదేశీయులు వీసా గడువు

➤ మిగతా 12వ పేజిలో..

## భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

**ఇరాన్ నుంచి భారతీయ విద్యార్థులు వెనక్కి**

**న్యూఢిల్లీ,జూన్ 20 తెలంగాణ పత్రిక :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను ఆ దేశం తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు. కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు

➤ మిగతా 12వ పేజిలో..

## పోలవరంతో భద్రాచలం మునక

- రాముడు తెలంగాణలో.. భూములు ఎపిలో
- ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి
- తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

**హైదరాబాద్,జూన్20 తెలంగాణ పత్రిక :** పోలవరం నిర్మాణంతో భద్రాచంల పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో



➤ మిగతా 12వ పేజిలో..

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం


- సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు..
- ప్రత్యేకంగా 917 జీవో విడుదల

**హైదరాబాద్, జూన్ 20 తెలంగాణ పత్రిక :** బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా

➤ మిగతా 12వ పేజిలో..

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,జూన్ 20 :** మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

➤ మిగతా 12వ పేజిలో..

## కేసీఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీష్

- నీళ్లతో రాజకీయం చేసిన పార్టీ బిఆర్ఎస్
- జగన్‌తో కుమ్మక్కయి కృష్ణ జలాలకు తిలోదకాలు
- భువనగిరి ఎంపి చామల కిరణ కుమార్

**హైదరాబాద్, జూన్20 :** బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో

➤ మిగతా 12వ పేజిలో..

## సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

- ఇంకా విడుదల కాని రూ. 1,161 కోట్లు బోనస్ మొత్తం..
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్,జూన్ 20 తెలంగాణ పత్రిక :** సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్

➤ మిగతా 12వ పేజిలో..



## మహిళా ప్రొఫెసర్ల సమస్యలను పరిష్కరించాలి

**ప్రభుత్వానికి మహిళా మెడికల్ ప్రొఫెసర్ల వినతి**

**హైదరాబాద్,జూన్ 20 తెలంగాణ పత్రిక :** మహిళా ప్రొఫెసర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడికల్ కాలేజీ మహిళా ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా

➤ మిగతా 12వ పేజిలో..

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు -**




**కోదాడ : జూన్ 20 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**
అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజన్ గౌడ్ లు పాల్గొని ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందులకోటేశ్వరరావు, రావెళ్లకృష్ణారావు, విద్యాసాగర్, నలజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి,బాగ్దాద్,యాదగిరివంటిపుల్లి శ్రీను, రమ,నెమ్మది దేవమని,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి



**బోయినపల్లి (తెలంగాణ పత్రిక, జూన్, 20)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డా.చెన్నమనేని వికాస్, మేనమామ, సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు, ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, ఈరోజు బోయినిపల్లి మండలం కోరెం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ శ్రేణులు,కార్యకర్తలు ఉన్నారు.

# రూపాదేవి ప్రథమ వర్ధంతి వేడుకలు



**గంగాధర జూన్ 20 (తెలంగాణ పత్రిక) :**
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ప్రథమ వర్ధంతి వేడుకలను శుక్రవారం గంగాధర మండల ప్రజా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంగాధర ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వై ఎస్ ఎన్ గార్డన్స్ లో ఆలేరు నియోజకవర్గంలో ఎనిమిది మండలాలకు సంబంధించిన 490-మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. బొమ్మల రామారం మండలంలో - 59,తుర్కపల్లి మండలంలో - 45,రాజపేట మండలంలో - 39,మూటకొండూరు మండలం - 41,ఆత్మకూరు మండలంలో - 56,గుండాల మండలంలో - 40,ఆలేరు మండలం - 53,యాదగిరిగుట్ట మండలం- 83,మిగతా లబ్ధిదారులకు -74 చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

# వెటర్నరీ అధికారిచే ధృవీకరించిన తర్వాతనే క్రయ,విక్రయాలు జరపాలి

**ముస్తాబాద్ పంచాయతి కార్యదర్శి మోతె రమేష్**




**ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున ముస్తాబాద్ పంచాయితీ కార్యదర్శి మోతె రమేష్ మటన్ షాప్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెటర్నరీ అధికారిచే గొర్రెలు, మేకలను ధ్రువీకరించిన తర్వాతనే క్రయ,విక్రయాలు చేయాలని, షాపులను షట్టర్ లోపల మాత్రమే పెట్టుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో ఈగలు,దోమలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు.

# ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి - జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 20 తెలంగాణ పత్రిక**
రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపాలి పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించిన ఎస్పీ నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ ఈ రోజు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ.... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరితగతిన ఇన్విస్టిగేషన్ పూర్తి చేయడంతో పాటు , బాధితులకు త్వరితగతిన కంపెన్సేషన్ (పరిహారం) వచ్చేలా చూడాలని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, డీసీఆర్బీ డిఎస్పీ విష్ణు మూర్తి , జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్స్,ఆర్.ఐ లు, సబ్ ఇన్స్పెక్టర్స్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందింపజేయాలి

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి మార్వాడి గంగరాజు పిలుపు**





**సిరిసిల్ల టౌన్ జూన్ 20 (తెలంగాణ పత్రిక)**
జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం సిరిసిల్లలో జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి మార్వాడి గంగరాజు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజాసైన్స్ వేదిక అని పేర్కొంటూ దీనిని ఉద్యమ రూపంలో మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యత్వాన్ని పెంచాలని కోరారు. పాఠశాల స్థాయిలో సైన్స్ డే లు, సైంటిస్టుల ఆవిష్కరణల గురించి వారి ప్రాముఖ్యతను తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈనెల 22న ఆదివారం జరగబోయే రాష్ట్ర స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన కవి, రచయిత, దాశరథి అవార్డు గ్రహీత జూకంటి జగన్నాథం మాట్లాడుతూ సమాజంలో విద్యా, విజ్ఞాన సమాచారం అందుబాటులో ఉన్న నేటి కాలంలో ప్రజల్లో ప్రశ్నించే తత్వం లోపిస్తోందన్నారు. ఫలితంగా అనేక అంద విశ్వాసాలు మూఢనమ్మకాలు పెరిగిపోయి ప్రజల్లో సంకుచిత భావాలు ఏర్పడుతున్నాయని వివరించారు. వీటి నుంచి ప్రజలను బయట పడేయాలంటే మేధావి వర్గం ఉపాధ్యాయులు విద్యావంతులంతా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జన విజ్ఞాన వేదిక గత మూడున్నర దశాబ్దాలుగా ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని నెలకొల్పడంలో అప్రతిహతంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్ మాట్లాడుతూ మన దేశం వైజ్ఞానిక రంగంలో అభివృద్ధి చెందాలి అంటే విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ వైఖరి స్వభావాన్ని పెంపొందించాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వారం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ మాస పత్రిక విజ్ఞానాన్ని అందించే మంచి పత్రికను ఆదరించేలా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సంపత్ రమేష్, గుర్రం ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బుర్క గోపాల్, తౌటు మధుసూదన్, జిల్లా కోశాధికారి మెడపట్ల కిషన్, జిల్లా కార్యదర్శి గొర్రె రాజలింగం, జిల్లా బాధ్యులు పాకాల శంకర్ గౌడ్, హనుమంతు పాల్గొన్నారు.

# శ్రీ రాజ రాజేశ్వర స్వామి సేవలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి




**వేములవాడ, జూన్,20, తెలంగాణ పత్రిక.**
వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు స్వస్తి తో స్వాగతం పలికారు.కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేశారు.ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ని చైర్మన్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసిన ఆలయ ఈఓ రాధభాయ్.

# కెనడా లో టొరంటో లో జరగనున్న అంతర్జాతీయ విద్య సదస్సుకు ఎంపికైన జాతీయ యువజన అవార్డు గ్రహీత గుజ్జుల రాజ్ కుమార్.




**వరంగల్ జిల్లా జూన్ 20 తెలంగాణ పత్రిక**
కెనడా దేశంలోని టొరంటో లో జరగనున్న యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ అక్టోబర్ 3 నుండి 6వ తేదీ 2025 నాలుగు రోజుల పాటు జరిగే విద్యా సదస్సుకు భారత్ నుండి జాతీయ యువజన అవార్డు గ్రహీత గుజ్జుల రాజ్ కుమార్ ఆహ్వానం అందుకున్నారు ఈ సదస్సుకు ప్రపంచ దేశాల నుండి వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులు పాల్గొంటారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు యువ నిపుణులను నిమగ్నం చేస్తుంది యునైటెడ్ నేషన్స్ సూత్రాల గురించి అది ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడానికి వారికి సహాయపడుతుంది. ఈ సదస్సులో పాల్గొన్న వారికి అంతర్జాతీయ సంక్షోభ నిర్వహణ యొక్క వాస్తవ ప్రపంచ అనుకరణను అందిస్తుంది ఇక్కడ వారు వారి వ్యూహాత్మక ఆలోచన వ్యక్తుల మధ్య నైపుణ్యాలను పరిరక్షించే సంపూర్ణ దృశ్యాలను నావిగేట్ చేయాల్సిన అవసరం ఉంది. అని అన్నారు.

# రాజన్న అనుబంధ ఆలయాలను సందర్శించిన ఈఓ రాధా బాయి




**వేములవాడ, జూన్,20, తెలంగాణ పత్రిక.**
శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ అలయాలైన శ్రీ బద్దీ పోచమ్మ అమ్మవారి ,శ్రీ భీమేశ్వర స్వామి ,శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాలను ఈరోజు ఈఓ సందర్శించి బద్ది పోచమ్మ గుళ్లో రాబోయే ఆషాడ మాసం పట్టణ వివిధ కుల సంఘాలు జరపబోయే బోనాల పండుగ జాతర అడిగి తెలుసుకున్నారు. ఈఓ వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాహణ అధికారి గోవిందు అశోక్ కుమార్, అనుబంధాలయాల పర్యవేక్షకులు వి వెంకట ప్రసాద్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# నేడు ప్రపంచ యోగా దినోత్సవం




**పాలకుర్తి,జూన్ 20(తెలంగాణ పత్రిక):**
ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సుధ హై స్కూల్ చిన్నారులను యోగా అనే అక్షర క్రమంలో కుర్చోబెట్టారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా వలన కలిగే లాభాలను, మానసిక శారీరక అభ్యున్నతికి ఎలా ఉపయోగ పడుతోందో తెలియచేశారు. శనివారం జరిగే యోగా ప్రత్యేక కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందిగా స్కూల్ కరస్పాండెంట్ రాపాక విజయ్ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ, జూన్,20, తెలంగాణ పత్రిక.**
వేములవాడ పట్టణంలో మహాలక్ష్మీ వీధిలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల మహెూత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. వెంట ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల సరుకుల పంపిణి




**శివ్వంపేట/తెలంగాణ పత్రిక20**

శివ్వంపేట : మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన సీనియర్ విలేఖరి శేరిపల్లి నరేష్ స్వాతి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శివ్వంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం శేరిపల్లి నరేష్ దంపతులు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి 5 కేజీల సన్న బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా పరిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి తమకు వేతనాలు రావడం లేదని ఈ విషయం తెలుసుకున్న నరేష్ దంపతులు వారి పెండ్లి రోజు సందర్భంగా మాకు బియ్యంతో పాటు గా నిత్య వసర సరుకులు అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఆ భగవంతుడి ఆశీర్వాదాలతో నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, విలేకరులు గోవింద్ చారి, రాజు, సానే ఆనంద్, రాజీపేట నగేష్, ఖదీర్ లతో పాటు పరిశుధ్య కార్మికులు ఉన్నారు.

# యోగ శారీరక వికాసానికే కాదు,మానసిక ప్రశాంతతకు తోడ్పడుతుంది




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక)**

యోగ శారీరక వికాసానికే కాదు,మానసిక ప్రశాంతతకు తోడ్పడుతుంది అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి మంజుల,ఎన్సీసి అధికారి దూడల వెంకటేశ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా గురించిన అవగాహన కొరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులు యోగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాను ప్రపంచ దేశాలన్నీ కూడా అంగీకరించి యోగ సాధన చేస్తున్నాయని, యోగాను ప్రతిరోజు మనము సాధన చేసినట్లయితే ఆరోగ్యంగా మానసికంగా ఉండడానికి యోగ తోడ్పడుతుందని అన్నారు. ఈ 11వ యోగా దినోత్సవం 'యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్' అన్న దీంతో ఈ సంవత్సరం యోగా దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. రేపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్సిసి ఆధ్వర్యంలో యోగ డే జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,ఎన్సీసి కాడేట్స్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి.

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.**



**ఏటూరునాగారం(ములుగు)జూన్20**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ (జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినది. జిల్లా లోని 222 రేషన్ షాపుల ద్వారా తేది.19.6.2025 నాటికి కేవలం 19 రోజుల్లో 5,218 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం ను లబ్ధిదారులకు పంపిణీ చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో రేషన్ కార్డుదారులకు ఇబ్బందుల కలుగకుండా రేషన్ సన్న బియ్యం లబ్దిదారులకు100 శాతం పంపిణీ చేయడం జరిగినదని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను ఘనంగా సన్మానించిన యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక)**

వికలాంగుల హక్కుల కోసం, ఆత్మాభిమానం కోసం, అధిక పెన్షన్ కోసం గత 17 సంవత్సరాలుగా పోరాడుతున్న మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం "పద్మశ్రీ "అవార్డును ప్రకటించడంతో,హర్షం వ్యక్తం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగులు గురువారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.హెచ్ పి ఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ధరణీకోట నర్సింహ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వికలాంగులు పంచాయతీ నుండి పార్లమెంటు వరకు ఎన్నికల్లో పోటీ చేసి,రాజకీయ రంగంలో వికలాంగులు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా దామాషా ప్రకారం వికలాంగులుకు సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు అనంతుల ఎల్లారెడ్డి ,సింగం కరుణాకర్,సింగారం రమేష్,ఎర్ర వీరయ్య,లోడి ధనుంజయ,మచ్చ ఉపేందర్,ఇంజ పద్మ, కాటేపల్లి రజిత,పాక నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపూర్ (కె) పాఠశాలలో మొక్కలు నాటిన ప్రముఖులు

**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక)జూన్ 20**

2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి బడి బాట పూర్తయిన సందర్భం పురస్కరించుకొని శుక్రవారం నిజాం పూర్(కె) ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు పోట్రు.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నిజాంపూర్ మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ ప్రదీప్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు.అనంతరం మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ కుమార్ మొదలగువారు పాంశాలను పరిశీలించారు.పాఠశాల గదులలో ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను చూసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపూర్ (కె)ప్రాథమిక పాఠశాల ఆవరణము పరిశుభ్రంగా మరియు చక్కని ప్రశాంతమైన వాతావరణముతో ఆహ్లాదకరంగా ఉందని,ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ చక్కగా పనిచేస్తున్నారని అన్నారు.జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిజాంపూర్ (కె)పాఠశాల రాష్ట్రస్థాయిలో గ్రీన్ ఛాంపియన్ పురస్కారం అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపూర్ మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి,పంచాయతీ సెక్రటరీ ప్రదీప్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,ఉపాధ్యాయులు నవనీత, సునీత, అంగన్వాడి టీచర్ సువర్ణ,ఆశ కార్యకర్త మానస, తల్లి దండ్రులు నాగరాజు,సుగుణమ్మ,శ్రీను, మానయ్య,రమేష్,దశరథ్,ఆనందం మొదలగువారు పాల్గొన్నారు.





# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజులు అరికట్టాలని DYFI ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ముందు ధర్నా....

- **విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో అమలు చేయాలి**
- **ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న స్కూలు వెంటనే మూసివేయాలి**
- **అనంతరం డిఇఓ సూపర్డెంట్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.**
- **డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు**

**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 20**

సంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజులను నిరసిస్తూ, జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చి విద్యను పూర్తిగా వ్యాపారం చేస్తున్నాయి జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేటు స్కూల్స్ నడుస్తున్న విద్యాధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అర్థం ఏమిటని ప్రశ్నించారు . ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘటించి విద్య హక్కు చట్టాన్ని కూడా అమలు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను మాయ మాటలు చెప్పి తప్పుడు ప్రచారాలు చేస్తూ లాభార్జనే తమ దేంగా ప్రైవేటు విద్యావ్యవస్థ కొనసాగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుకునే పుస్తకాలు కూడా వాళ్ళు వేసుకునే బటలు కూడా విద్యాసంస్థల్లో పెట్టి వ్యాపారం కొనసాగిస్తుంటే విద్యాధికారులు మాత్రం మొద్దు నిద్ర పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుక్స్ దుస్తుల పేరుతో 8000 రూపాయల నుండి 12 వేల వరకు దోపిడీ చేస్తున్నారని అన్నారు.జీవో నెంబర్ ఒకటి ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలు పాటించాల్సిన నిబంధనలు ఏ ఒక్క ప్రైవేటు విద్యాసంస్థ కూడా పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలను బాగుపరచాలని చెబుతూనే ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఎల్కేజీ విద్యార్థికి 40,000 నుండి 1,20,000 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం ఉన్నప్పటికిని కనీసం దానిపై ఆలోచన చేస్తే పరిస్థితి లేదని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులతో కూడిన కమిటీని ప్రతి ప్రైవేటు స్కూల్లో వేసి ఫీజులు నిర్మించాలని చట్టం చెప్తా ఉంటే దాన్ని ఉల్లంఘటించి 25% నుండి 30% వరకు ఫీజులు పెంచుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. లాంటి విద్యాసంస్థలు ప్రధానంగా ఉన్నాయని అన్నారు. అదే విధంగా అనుమతులు లేకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చల వేడిగా బ్రాంచీలు ఓపెన్ చేస్తూ హడావిడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన డివో సూపర్డెంట్ గారు తక్షణమే చర్యలు తీసుకొని నోటీసులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా నాయకులు శ్రీకాంత్ ప్రశాంత్ శివకుమార్ నాగరాజ్ సాయి తదితరులు పాల్గొన్నారు



# దాతల సహకారం అభినందనీయం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**పీడియాట్రిక్ విభాగంలో దాతలతో కలిసి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్**

**వరంగల్ జిల్లా జూన్ 20 తెలంగాణ పత్రిక**

ఎంజీఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగానికి పరికరాలు అందించిన దాతల సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.శుక్రవారం యంజీఎం ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగానికి బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్, జనప్రియ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద 60 లక్షల రూపాయల విలువ చేసే పీడియాట్రిక్ విభాగానికి చఅవసరమయ్యే ఎక్స్ రే, ఈ సీజీ మెషిన్, పారా మానిటర్లు, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ వంటి13 వివిధ రకాల పరికరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ తో పాటు పొరుగు రాష్ట్రాలైన చత్తీస్గడ్ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రిలో సి ఎస్ ఆర్ కింద దాతలు అందించిన పరికరాల వల్ల ఎన్ ఐసీయూ, ఎస్ ఎన్ సి యు పీడియాట్రిక్ విభాగాలు బలోపేతమై చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు తోడ్పడుతాయని అన్నారు. దాతలు ముందుకు వచ్చి మరింత ఉదారత వహించి ఆసుపత్రికి కావాల్సిన అవసరాలను కల్పించాలని కలెక్టర్ కోరారు.ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గత సంవత్సరం కాలం నుండి తరచుగా తనిఖీలు చేస్తూ ఆసుపత్రి బలోపేతం, మెరుగుదలకు కృషి చేయడం జరుగుతున్నదని అన్నారు.అనంతరం ఎంజిఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్ కంట్రీ హెడ్ సుధా జిజారియా, జనప్రియ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సతీష్ కుమార్, ఎంజీఎం పర్యవేక్షకులు కిషోర్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎం ఓ లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బడి బాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో 14.215 మంది విద్యార్థులు చేరిక.



**సంగారెడ్డి జూన్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......**

సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాటలో భాగంగా 9 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన బడిబాటలో 14215 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు సమగ్ర శిశు సీఈవో వెంకటేశం తెలిపారు. సంగారెడ్డి లోని కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు 1.వ తరగతిలో 5.423 రెండు నుంచి పదవ తరగతి వరకు 6,562 మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు. ఇతర ప్రైవేటు పాఠశాలల నుంచి 2.230 విద్యార్థులు ప్రభుత్వ బడిలో చేరినట్లు పేర్కొన్నారు. బడిబాటలో భాగంగా మొత్తం 14215 మంది విద్యార్థులు చేరినట్లు ఆయన తెలపడం జరిగినది. ఇక ఆగస్టు వరకు ఉంది కాబట్టి ప్రభుత్వం ఇచ్చినటువంటి 20,000 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం మా యొక్క లక్ష్యమని అప్పటివరకు ఇచ్చినటువంటి టార్గెట్ ను పూర్తి చేసుకుంటామని ఆయన తెలపడం జరిగినది.

# శంషాబాద్ మండల రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలి.

**పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్.**



**శంషాబాద్ ప్రతినిధి, జూన్20, తెలంగాణ పత్రిక..**

శంషాబాద్ మండల రైతులకు రైతు బారోస నిధులు వెంటనే విడుదల చేయాలని మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బోర్కుంట సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుర్కుంట సతీష్ మాట్లాడు రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా లోని కొన్ని మండలాల రైతుల పట్ల అవలంబిస్తున్న మొండి వైఖరిని వీడాలన్నారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసాను నిలిపివేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ కచ్చితంగా శంషాబాద్ పట్టణ, మండల రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి రైతు రుణమాఫీని వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా సకాలంలో రైతు ఖాతాలలో డబ్బులు రాకపోతే రైతులందరిని సంఘటితం చేసి భారీ నిరసన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డిసిసిబి డైరెక్టర్ మంచర్ల మోహన్ రావు, మాజీ సర్పంచ్ డి సత్యనారాయణ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, నరుడా గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు.....



మండల వ్యవసాయ అధికారి జావిద్. (తెలంగాణ పత్రిక రేగోడు 20)

ఫర్టిలైజర్ దుకాణదారులు కల్తీ విత్తనాలు నకిలీ ఎరువులు రైతులకు అమ్మకాలు అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని ఏవో జావిద్ అన్నారు. శుక్రవారం రేగోడు లో ఆయన ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని ఫర్టిలైజర్ దారులకు సూచించారు.

## పెద్దమ్మ బోనాల పండగ మహోత్సవంలో పాల్గొన్న ఏనుగు మనోహర్ రెడ్డి



వేములవాడ, జూన్,20, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాల పండగ మహోత్సవంలో భాగంగా "పెద్దమ్మ-దుర్గమ్మ" అమ్మవార్లను దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్య క్షుడు బైరి సతీష్,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్,నిమ్మ శెట్టి విజయ్,నరాల శేఖర్, సిరిగిరి చందు, జోగిని శంకర్,&కొండ కనుకయ్య, కందుల క్రాంతి, మరియు విజయ్ యాదవ్ గుడిసె దేవరాజు,బాబు, పిల్లి శ్రీకాంత్,గొట్టం దేవయ్య,రాజు,సిద్ధు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా.



సంగారెడ్డి జూన్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

వ్యవసాయ పరిశ్రమల కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సం ఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని కోరారు. పరిశ్రమల్లో చేసే కార్మికులకు ఎన్నో సమస్యలు ఉన్న వాటిని తీర్చడంలో విఫలం అవుతున్నప్రభుత్వాన్ని ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. కార్మికులకు ఎనిమిది గంటలు పని చేసిన సరి అయిన జీతం ఇవ్వకపోవడం అన్ని సమస్యలు తో కొట్టుమిట్టాడుతున్న వారికి పిల్లల ఫీజులు ఇంటి అద్దాలు కట్టుకోవడమే సరిపోతుందని ఆయన తెలిపారు. ధర్నాలో నాయకులు మరియు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ఆన్ లైన్ ప్రవేశ దరఖాస్తు తేదీ పొడగింపు



ధర్మసాగర్ జూన్ 20 (తెలంగాణ పత్రిక):

హకీంపేట్ కరీంనగర్ అదిలాబాద్ లలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతి లో ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించు తేదీని పొడిగించినట్లు ధర్మసాగర్ మండల విద్యాధికారి రామ్ ధన్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున మండల పరిధిలోని అర్హులైన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 22వ తేదీ లోపు మండల విద్యాధికారిని సంప్రదించాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు 01-9-2016 నుండి 31-8 -2017 మధ్య జన్మించిన వారై ఉండాలనీ ఆన్లైన్లో అప్లై చేయాలనుకునే విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు స్టడీ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ 5 ఫోటోలు తీసుకు రావాలన్నారు.పూర్తి వివరాలకు ఇంచార్జ్ మైసయ్య ఫిజికల్ డైరెక్టర్ ని ఫోన్లో 9908630095 లో సంప్రదించాలన్నారు.

## ఖమ్మం డిపో బస్ కండక్టర్ హఠాన్మరణం నివాళులర్పించిన విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 20)

ఖమ్మం డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్నటువంటి నాగార్జునపు నరసింహారావు ఆర్టీసీ కండక్టర్ గా చేసి పాత బస్టాండ్ లో ఎంక్వయిరీ లో డ్యూటీ చేస్తూ 18 / 6/ 25 నా చనిపోయారు ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ నరసింహారావు కి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో ఓలోజు రామాచారి జుజ్జూరి వెంకటేశ్వర్లు జుజ్జూరి సత్యవతి తాడోజు వెంకటాచారి 59వ డివిజన్ విశ్వ బ్రాహ్మణ కమిటీ పాల్గొన్నారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.

# మేమేం పాపం చేశాం

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రైతుల ఆవేదన

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రైతులకు రైతు భరోసాలు మొండిచేయి**

**ఆందోళనలకు సిద్ధమవుతున్న రైతులు**

**మేడ్చల్ పిఎసి సీఎస్ చైర్మన్ రణ్ దీప్ రెడ్డి**

మేడ్చల్ జూన్ 19 ( తెలంగాణ పత్రిక):-

పక్క జిల్లాల రైతుల ఖాతాలో టిక్కు టిక్కు అంటూ రైతు భరోసా నిధులు పడుతుంటే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కు మాత్రం ప్రభుత్వం మొండి చేయి చూపడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని ఏ ఒక్క రైతు ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడలేదు. రైతు భరోసా కింద ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు రూ. 6 వేల చొప్పున రైతు అకౌంట్లో నేరుగా వేస్తుంది. అయితే పక్క జిల్లా రైతుల ఖాతాలో ఇప్పటికే రెండు దఫాలు గా రైతు భరోసా నిధులు పడగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని రైతుల అకౌంట్లో ఇప్పటివరకు చిల్లి గవ్వ పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మేమేం పాపం చేశామంటూ రైతులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

**49.727 వేల మంది రైతులకు అన్యాయం.**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో 6 గ్రామీణ మండలాలు, 5 పట్టణ మండలాలలో 45 వేల 067 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తారు. మొత్తం 49,727 మంది రైతులు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలోని మేడ్చల్, షామీర్ పేట్, కీసర, ఘట్కేసర్, దుండిగల్, కుత్బుల్లాపూర్, అల్వాల్ మండలాలలోని రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా కింద వారి ఖాతాలో డబ్బులు జమ కాలేదు. గత సంవత్సరం సైతం రైతు భరోసానిధులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రైతులకు అందలేదు. ఇక్కడ మరో విశేషం ఏందంటే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మూడు చింతలపల్లి మండలంలోని కొంతమంది రైతులకు రైతు భరోసా నిధులు వచ్చాయి. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో భాగమైన మూడు చింతలపల్లి రైతులకు రైతు భరోసా నిధులు ఇచ్చి జిల్లాలోని మిగతా రైతులకు ఇవ్వకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఓఆర్ఆర్ వల్లనే రైతులకు మొండి చేయి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండడమే రైతులకు శాపంగా మారింది. రింగ్ రోడ్డు కు సమీపం లో ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు రావని సంబంధిత అధికారులు పేర్కొంటున్నట్లు తెలిసింది. రింగ్ రోడ్డుకు సమీపంలో కాకుండా కొంత దూరంలో ఉన్న గ్రామాల రైతులకైనా రైతు భరోసా నిధులను మంజూరు చేయొచ్చు కదా అని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలి**

పక్క జిల్లా రైతులకు రైతు భరోస నిధులు మంజూరు చేసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రైతులకు మొండి చేయి చూపడం సరైన విధానం కాదని మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి పేర్కొన్నారు. పక్క జిల్లా రైతులకు ఇప్పటి వరకు



రెండు విడతల్లో రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో పడినప్పటికీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని రైతుల అకౌంట్లో ఇప్పటివరకు చిల్లి గవ్వ రాలేదని ఆరోపించారు. మేడ్చల్ జిల్లా రైతుల విషయంలో పక్షపాతం మాని రైతులందరికీ రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో వెయ్యాలని కోరారు. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని రణ్ దీప్ రెడ్డి కోరారు.

# కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష.

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**

పెద్దపల్లి, ప్రతినిధి 20 ( తెలంగాణ పత్రిక )

కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని, తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కట్టి ప్రపంచ స్థాయిలో తెలంగాణ లో గుర్తింపు తెచ్చిన ప్రాజెక్టు అని, ఎలక్షన్లలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి కెసిఆర్ పేరు ప్రతిష్టలను దెబ్బతీసే విధంగా చేశారని, ఇప్పుడు కమిషన్ వేసి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రోజున పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని, పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలుపరిచి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని, కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి చేరే



విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి బిఆర్ఎస్ నాయకులపై కుట్ర, కుతంత్రాలతో కేసులు నమోదు చేస్తూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎదుర్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, రామగుండం బిఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఈ హామీలను ప్రశ్నిస్తూనే గ్రామస్థాయి, పట్టణ స్థాయిలలో పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక





సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోమండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల జిల్లాలో ఆదివాసీ,పేద రైతులపై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు నిలిపివేయాలి

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా స్టాఫర్, జూన్ 20:

టైగర్ కారిడర్ పేరుతో ఆదివాసీలు సాగుచేస్తున్న భూముల నుండి, నివసిస్తున్న ప్రాంతాల నుండి ఆదివాసీలను, పేదలను దూరం చేసి కార్పొరేట్ కంపెనీలకు అదుపులను,భూములను కట్టబెట్టేందుకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జి ఓ 49 తీసుకొచ్చాయని, జి ఓ 49 టైగర్ కారిడర్ ను రద్దు చేయాలనీ,మంచిర్యాల జిల్లాలో ఆదివాసీ,పేద రైతుల పై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్, కుంరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లా పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గారు క్లాసులను ప్రారంభిస్తు మాట్లాడారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం షెడ్యూల్ ప్రాంతాల్లోని గ్రామ సభ పేసా షెడ్యూల్ హక్కులను కాలరాసి ఆ అటవీ లోని ఖనిజ సంపదలను పెట్టుబడి దారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పాజెప్పెందుకు విధానం తీసుకొచ్చింది. అందులో భాగంగా ఛత్తిస్ ఘడ్ ప్రాంతం లోని హసదే అటవీ ప్రాంతం లోని 4 లక్షల ఎకరాలను ఆదాని



నికి అప్పాజెప్పింది దేశంలో అటవీ ప్రాంతం లోని ఆదివాసీలను అక్కడి నుండి వెళ్లగొట్టి టైగర్ కారిడర్ ల పేరుతో భూములను తీసుకొంటుంది దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు వస్తే, 4 లక్షల ఎకరాలకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. ఇంకా 8 లక్షల ఎకరాల భూమి సాగు చేస్తున్న పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్న దాని జాడ లేదని తిరిగి పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికా



రులతో దాడులు చేయించడం దుర్మార్గం అని, తక్షణమే సాగులో ఉన్న పోడు సాగుదారులకి హక్కు పత్రాలు ఇవ్వాలని వారిపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి , ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, నర్సుల పోస్టులను భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఆశయ్య, మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, కార్యదర్శి వర్గ సభ్యులు కె .అశోక్,బొడెంకి చందు,జి .ప్రకాష్,ఎర్ర పుల్లం, జిల్లా కమిటీ సభ్యులు జి .అశోక్,కె .లింగన్న,సామల ఉమారాణి నాయకులు సిడం సమ్మక్క,తుమ్మ రేణుక, కె .బుచ్చన్న, మిడివెల్లి రాజు,చల్లూరి దేవదాసు, కామెర మదుకర్,సరిత,పాయిరల రాములు, అభినవ్, నీరజ,రమాదేవి,శ్రీకాంత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3,12,879మంది రైతుల ఖాతాలలో రూ. 298.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి కాంప్లెక్స్ ( తెలంగాణ పత్రిక ) జూన్ 20



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాలలో 298. కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 373910 మంది రైతులకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16 వ ,తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 218180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 116.32. కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17 వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 74894 మంది రైతుల ఖాతాలలో రూ.128.65 కోట్ల నిధులు, 18, 19, 20 వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19805 మంది రైతుల ఖాతాలలో రూ. 53.46 కోట్ల నిధులు జమ చేసిందని తెలిపారు ఐదు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 312879 మంది రైతుల ఖాతాలలో రూ.298.43 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు .

# ఓదెల తహసిల్దార్ ను కలిసిన కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 20 ( తెలంగాణ పత్రిక )

స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని ఓదెల తహసీల్దార్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ధీరజ్ కుమార్ ని స్థానిక కేటీఆర్ సేన జిల్లా జిల్లా అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్ శుక్రవారం వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్,సోషల్ మీడియా మండల కన్వీనర్ గడ్డం శ్యామ్ కుమార్,అంబాలకుమార్ తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి






కరీంనగర్ టౌన్, జూన్ 20(తెలంగాణ పత్రిక)

మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో జడ్పీ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రారంభించారు. అలాగే ఎన్ఆర్ఈజీఏ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను, ఎస్సీ కాలనీలో ఎస్డీఎఫ్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు.రంగపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఏ కింద 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. లక్ష్మీపూర్ గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, పంచాయతీరాజ్ డీఈ రవిప్రసాద్, ఏఈ వెంకన్న, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, అలూరి శ్రీనాథ్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, కోంద్ర సురేష్, కనకం అశోక్, బి.సునీల్, ఎడ్ల సతీష్, ఎం.నాగిరెడ్డి,చంద్రారెడ్డి,గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, మల్లలికార్జున్, కనకం కుమార్,అంగన్వాడీ టీచర్ గోపు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ యోగ డే సందర్భంగా




మందమర్రి టౌన్ జూన్ 20 (తెలంగాణ పత్రిక)

ప్రపంచ యోగ డే సందర్భంగా జూన్ 21 ఆయుష్ డిపార్ట్మెంట్ (ఆయుర్వేదిక్ )డాక్టర్ నీరజ ఆధ్వర్యంలో యోగ డే కార్యక్రమము నిర్వహించబడుతుంది. శనివారము జూన్ 21 ఉదయం 8:15 నిమిషాలకు మున్సిపల్ ఆఫీసు లోపల కార్యక్రమం జరుగుతుంది. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ తుంగపెల్లి రాజలింగం పాల్గొంటారు.కాబట్టి మందమర్రి బస్టాండ్ ఏరియాకుకు సంబంధించిన వివిధ పార్టీల నాయకులు వ్యాపార సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ,విద్యా సంస్థలు, వాకర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక నివాస ప్రజలు, సేవా సంస్థలు మరియు పిరమిడ్ మెడిటేటర్స్ ఆరోగ్య అభిలాశులు అందరూ హాజరు కాగలరు.

# ఆరోగ్య సమాజానికి యోగా అద్భుత మార్గం - మాజీ ఎంపీ నామ

**భారతీయ సంస్కృతికి ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన**

**యోగా - మాజీ ఎంపీ నామ**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 20)

జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యోగా మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, శారీరకంగా మరియు మానసికంగా సమతుల్యం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజువారీ జీవనశైలిలో యోగాసనాలు, ధ్యానం, శ్వాసాభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు. యోగా వ్యక్తిత్వ వికాసానికి, లోతైన ఆలోచనశక్తి పెంపునకు, శాంతి, సౌఖ్యం, ఐక్యతను అందించే శక్తిమంతమైన సాధనమని అభివర్ణించారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలు యోగా చేయాలని సూచించారు. యువత దీన్ని జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన దినచర్యలో భాగంగా ప్రతి రోజు యోగా చేస్తానని నామ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం పెంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో యోగా కార్యక్రమాలను ప్రోత్సహించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని నామ ఆకాంక్షించారు.

# పాలస్తీనా ఇరాన్లపై యుద్ధ దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే

**ఇజ్రాయిల్ ఉక్రెయిన్ లను ప్రోత్సాహిస్తున్న అమెరికా బారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది**

**ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలి**

**యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**



నర్సంపేట జూన్ 20 తెలంగాణ పత్రిక

యుద్ధోన్మాదంతో సామాన్య ప్రజలను బలికొంటూ ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేస్తు ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించాలని చూస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలికే బిజెపి మోడీ పద్ధతులను మార్చుకోవాలని లేకపోతే ప్రజా వ్యతిరేకతను చెవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నర్సంపేట పార్టీ ఆఫీస్ లో కామ్రేడ్ కుసుంబ బాబురావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాద గోని రవి మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ విధానం సంక్షోభం లో చిక్కుకొని ఆ విధానం అనుసరిస్తున్న అమెరికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాల పై ఆర్థిక సుంకాలు, ట్యాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆంతరంగిక సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోసి సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి యుద్దాలు చేస్తున్న తీరు భారత దేశం - పాకిస్తాన్ సమస్య, ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ఇజ్రాయిల్ - పాలస్తీనా గాజా యుద్ధ సమస్య, నేడు ఇజ్రాయెల్ ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధ దాడులు యావత్ సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు పేద, వర్తమాన అభివృద్ధి చెందుతున్న దేశాలలో దోపిడీ ని పెంచి పోషిస్తున్న తీరు అంతర్గత సమస్యలను పోషించి నేడు పతనం చెందుతున్న తీరు తో యుద్దాలను ఎగదోయటం జరుగుతుంది అని ఆ క్రమంలోనే నేడు ప్రపంచంలో వివిధ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు దెబ్బ తింటున్న సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ వ్యవస్థ ను తేటతెల్లం చేస్తుంది అని దీనికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్తె తప్ప ఈ పెట్టుబడి దారీ, సామ్రాజ్య వాద వ్యవస్థ కాదని అందుకు అనుగుణంగా ప్రపంచ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి అని, ప్రజలు ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడీ పెట్టుబడి దారీ వ్యవస్థ ను కూల్చాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి గత పదకొండు సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా, మతాలకు అతీతంగా పని చేయకుండా విద్వేష రాజకీయాలను, మతోన్మాద రాజకీయాలను చేస్తున్న తీరు తో ప్రపంచం ముందు తలవంపుల పాలు కావడం జరుగుతుంది అని దీనికి వ్యతిరేకంగా పీడిత ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలలో బాగంగా జూన్ 20 నుంచి జిల్లా వ్యాప్తంగా పౌరహక్కుల పరిరక్షణ - ఓంకార్ పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలు నిర్వహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై అనుసరిస్తున్న సాచివేత విధానాలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్తాయి లో ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న వంగల రాగసుధ కనకం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల క్లైయిమ్ -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ

**టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత - సతీష్ జక్కుల,టాటా ఏ ఐ ఏ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్**






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 20)

తన్నీరు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏ ఐ ఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. అనిల్ కుమార్ సెప్టెంబర్ 2022న టాటా ఏ ఐ ఏ ద్వారా వార్షిక ప్రీమియంగా రూ.28,761/- చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు.13 డిసెంబర్ 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.అయన నామినీగా ఉన్న తన్నీరు నాగలక్ష్మి జనవరి 8న క్లెయిమ్ ప్రక్రియ కొత్తగూడెం బ్రాంచ్ నందు ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మార్చి 28, 2025న క్లెయిమ్ మొత్తం రూ. 1,00,00,000/- (ఒక కోటి)వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు సంవత్సరాలలోనే అనుకోని రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి తన్నీరు నాగలక్ష్మి అకౌంట్లో జమ చేయడం జరిగింది.

**టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత**

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబ నేత జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి.ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడేళ్లలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయీస్ రాహుల్ వెంకటేష్, tata aia devlopment officer (BA) కొచ్చెర్ల కమలరాణి, తదితరులు పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# విదేశాలలో స్థిరపడిన పెరిగిన ఊరిపై తరగని ప్రేమ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 20

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట ఊరు మీద ఏల్లలు దాటిన పెరిగిన అమ్మమ్మ ఊరు మీద ప్రేమ తరగలేదు. విదేశాల్లో స్థిరపడినా పెరిగిన పల్లెను మరువ లేదు. మల్లారెడ్డిపేటలోని అమ్మమ్మ ఇంటి లో పెరిగి అత్యున్నత స్థాయికి ఎదిగి,రాణిస్తున్నా వీలు దొరికినప్పుడల్లా అమ్మమ్మ ఊరికి సేవ చేస్తున్నాడు సిరినేని శ్రీనివాస్ రెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట లో పెరిగిన అమ్మమ్మ ఊరు పై మమకారంతో ఆలయ, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నాడు. అమ్మమ్మ తాతయ్య పెద్ది రాజవ్వ వెంకయ్యల జ్ఞాపకార్థం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి 1,01116 రూపాయలను అందజేశారు. అంతేకాకుండా గతంలో గజ స్తంభాల నిర్మాణానికి 25 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామనికి వచ్చిన శ్రీధర్ రెడ్డి ని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎన్నారై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన ఊరుకు ఎంత సేవ చేసినా తక్కువ నేనని,గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి ఇప్పటికే నాకు తోచినంత సహాయం చేసిన, అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని, గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తున్నాని, రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్ రెడ్డి, కావ్య కమిటీ సభ్యులు రామచంద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి.



సంగారెడ్డి జూన్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని బైపాస్ రహదారిలో ఈ నెల 21న అనగా శనివారం జరిగే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంగారెడ్డి యోగాసమితి గౌరవ అధ్యక్షుడు నవాజ్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి లోని కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం పీఎస్ఆర్ గార్డెన్ లో ఈ యొక్క యోగా దినోత్సవం జరిగేది అన్నారు కానీ ఈ సంవత్సరం మాత్రం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యోగా దినోత్సవం కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు కాబట్టి యోగ దినోత్సవం సందర్భంగా బైపాస్ రోడ్డు లోని రహదారిలో యోగ సమితి ఆధ్వర్యంలో పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే కలెక్టర్ మరియు, జిల్లా ఎస్పీ గారికి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి హాజరవుతారని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఉదయం ఐదు గంటలకు అందరూ హాజరుకావాలని ఆడవారు గానీ మగపిల్లలు గాని అధిక సంఖ్యలో పాల్గొని యోగ దినోత్సవ కార్యక్రమానికి స్వాగతం పలికి ప్రతిరోజు వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# మాజీ సర్పంచ్ పెంటయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



ఊరుకొండ జూన్ 20(తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మరాసి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెంటయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గ్రామానికి చేరుకొని పెంటయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి, అయూబ్ పాషా, రమేష్ నాయక్, వహిదోద్దీన్, ఆదినారాయణ, మనోహర్ రెడ్డి, లోహిత్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు,తదితరులు ఉన్నారు.

# పోసానిపేట లో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాల పండుగ



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 20

కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి భవనాలను ఘనంగా నిర్వహించారు మహిళలు బోనాలతో ఊరేగింపుగా పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకొని బోనాలను , నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి ఏడు లాగ ఈ ఏడు కూడా వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని పెద్దమ్మ తల్లి కి పోతురాజుల విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ కుల సంఘాల సభ్యులు , ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు

# సకాల వర్షాల కోరికతో కప్పతల్లి పూజ

**పెద్ద పాపయ్యపల్లిలో సంప్రదాయ ఆచరణ.**



**హుజురాబాద్, జూన్ 20 (తెలంగాణ పత్రిక)**

హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లిలో వర్షాభావాన్ని పోగొట్టేందుకు గ్రామస్తులు సంప్రదాయ పద్ధతుల్లో కప్పతల్లి పూజ నిర్వహించారు. వానలు సకాలంలో కురిసి పంటలకు ఉపయుక్తంగా ఉండాలని ఆశిస్తూ గ్రామంలోని రైతులు, మహిళలు కలిసి కప్పలను అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.పాటలు పాడుతూ,భక్తిశ్రద్ధలతో కప్పతల్లి పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అన్నదాతలు సంతోషంగా ఉండాలని ప్రజలు ఆకాంక్షించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ పూజలు పాతకాలం నుంచి సంప్రదాయంగా నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. వర్షాలు కురిసే వరకు పూజలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రావుల వేణుగోపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, భరత్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి పేదింటికి ప్రభుత్వ పథకం చేరుతుంది : ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం.

- మండలం లో విస్తృత పర్యటన.
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం.



**పినపాక,, జూన్ 20 (తెలంగాణ పత్రిక)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూనే, ప్రతి పేదింటికి అభివృద్ధి, సంక్షేమాలను చేరవేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. మండలంలోని జానంపేట, భూపతిరావుపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన చేశారు. జానంపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని నాణ్యమైన, శుభ్రమైన భోజనం అందించాలని సూచించారు. భవనాలు శిథిలావస్థకు చేరాయని, స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలపడంతో స్పందించిన ఎమ్మెల్యే నూతన భవనాల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని పంచాయతీరాజ్ డి.ఈ ని ఆదేశించారు. అనంతరం జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణం నాణ్యతగా, త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, రెండో విడత కార్యక్రమంలో మిగిలిన అర్హులందరికి ఇల్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వంగా కాంగ్రెస్ పాలనను ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి దోచుకుతిన్న నేతలు నీతులు చెబుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలకు చేర్చడంలో కాంగ్రెస్ నాయకులు భాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ జి గోపాలకృష్ణ, ఎంపీడీఓ సునీల్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ పూనేం ఉమా మహేశ్వరి, కాంగ్రెస్ నాయకులు కొర్స ఆనంద్, పేరం వెంకటేశ్వరరావు, జి వెంకటరెడ్డి, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నూతన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం.జానంపేట గ్రామంలోని కొత్తగుంపు, భూపతి రావు పేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. భూపతిరావు పేట గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు.

# ఘనంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఉస్మానియా మస్జిద్ లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం ం మైనార్టీ నాయకుల ప్రత్యేక ప్రార్థనలు.**

**మంత్రి ఉత్తమ్ భవిష్యత్తులో తెలంగాణ రాష్టానికి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థనలు.**



**సూర్యాపేట జిల్లా బ్యూరో జూన్21 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మాత్యులు అభివృద్ధి ప్రదాత కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారి జన్మదిన శుభ సంద ర్భంగా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉస్మానియా మస్జీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు శుక్రవారం నాడు హుజూర్ నగర్ లోని ఉస్మానియా మస్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంత్రి ఉత్తమ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో జీవి స్తూ ప్రజా ప్రభుత్వంలో మరింత ప్రజాసేవ చేయాలని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఫోనులో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ షేక్ సైదా కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు హాజీ మహమ్మద్ అబ్దుల్ మజీద్ షేక్ బిక్కన్ షేక్ ఖాదర్ సాబ్ షేక్ రాజా అలీ బాబా ఎండి ఇబ్రహీం షేక్ జానీ పాషా ఎండి జానీ మియా షేక్ సుభాని షేక్ నాగుల్ మీరా ఎండి సిరాజ్ ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.





**కోదాడ : జూన్ 20 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ).**

కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని గ్రంథాలయం సెంటర్ వద్ద కోదాడ మండల నాయకులు ఐక్యంగా ఒకే ప్రాంతంలో ఘనంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ మండలానికి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారని కొనియాడారు గణపవరం గ్రామంలోకి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉండేది ఇప్పుడు అలాంటిది రెండు వైపులా నుంచి గ్రామానికి వెళ్లడానికి తారు రోడ్డు వేయించారు.రెండు నిమిషాల్లో గ్రామానికి చెరుకునేలా రోడ్డు మార్గం. అలాగే జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలందించాలని భగవంతుడు వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయన ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, గణపవరం గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, తొగర్రాయి వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు, రామలక్ష్మి పురం గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పుల సాగర్ రెడ్డి, యర్రవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే లతీఫ్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల సుభాష్ రెడ్డి, వేమూరి మధు, లిక్కి గురవమ్మ వెంకటయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్న కోటయ్య, బండి సత్యం ,కాసాని శ్రీనివాసరావు పిడమర్తి బిక్షాలు, పిడమర్తి వెంకట్రావు,మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి, హిమబిందు సుమన్ రెడ్డి, కాసాని శ్రీనివాసరావు, నల్లబండగూడెం మాజీ సర్పంచ్ యలమర్తి, సుశీల బెంజిమెన్ ,శరభయ్య దొరకుంట మాజీ సర్పంచ్ గద్దె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేసుకోవాలి

**ఏ డి ఏ దామోదర్ రెడ్డి**



**నర్సంపేట జూన్ 20 తెలంగాణ పత్రిక**

దుగ్గొండి మండలం వెంకటాపూర్, మల్లంపల్లి గ్రామాలలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, రైతు భరోసా కొత్త దరఖా స్తు ల ను నర్సంపేట ఏ డి ఏ దామోదర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనేది కేంద్ర ప్రభుత్వం ప్రతీ రైతుకు ఒక యూనిక్ ఐడి ని ఇస్తుంది కేంద్ర ప్రభుత్వ పథకల అమలుకు దీనిని అనుసంధానం చేయడం జరుగుతుంది.పీఎం కిసాన్ లబ్ధిదారాలకు తదుపరి విడత లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీ లొ నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్రప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కావున రైతులందరు ఫార్మర్ రిజిస్ట్రీ లొ త్వరితగతినా నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లొ ఏవో మాధ వి, ఏఈఓ వైజయంతి, రాజేష్ లు పాల్గొన్నారు.

# 1996-1997 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు 80.000.ఆర్థిక సహాయం



**కొడిమ్యాల జూన్ 20.తెలంగాణ పత్రిక. .**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామానికి చెందిన బొడ్డేలి ఆంజనేయులు. మమత. లకు. ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిలో పెద్ద కూతురు కృతిక (16) కు తల సేమియా అనే తీవ్రమైన రక్త లోపం ఉంది.ఈ వ్యాధి కారణంగా చిన్ననాటి నుంచి మందులు తీసుకోవాల్సి వస్తుంది.అలాగే ప్రతి 20 రోజులకు ఒకసారి హైదరాబాదు లోని తల సేమియా హాస్పిటల్ లో రక్తం ఎక్కించడం జరుగుతుంది. ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయాలంటే బి ఎమ్ టి (బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ) చేయించాలి.దీనికి ఈమె తమ్ముడి బోన్ మ్యారో మ్యాచ్ అయింది.బెంగుళూరు లోని బి ఎం జె హెచ్.ఆసుపత్రిలో ఈ చికిత్స చేయించాలి దీనికోసం 9.5 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో నిరుపేద అయిన ఆంజనేయులు ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని తనతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు 1996-1997 పదవ తరగతి బ్యాచ్.మిత్రులు కలిసి చికిత్స నిమిత్తం తమ వంతు సహాయంగా 80000. ఎనభై వెయ్యిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మీ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం చేస్తారని ఎదురు చూస్తున్న.బొడ్డేలి ఆంజనేయులు అకౌంట్ నెంబర్ 080410100181764.ఐ ఎఫ్ సి కోడ్. యుబిన్. 0808041 బ్యాంక్ అండ్ బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ కొడిమ్యాల ఫోన్ పే గూగుల్ పే నంబర్. 7893757927. 9908889280. 6281920625 నా కూతురు మీద దయతలంచి ఆర్థిక సాయం చేయదలచుకునేవారు ఈ ఫోన్ నంబర్లకు సంప్రదించగలరని ప్రార్థన.

# చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేత



**నర్సంపేట జూన్ 20 తెలంగాణ పత్రిక**

ముదురుకోల స్వామి నా యొక్క అడ్రస్ చలపర్తి గ్రామం వరంగల్ జిల్లా మా యొక్క తల్లి గారైన ముదురుకోల లక్ష్మి హైదరాబాద్ హాస్పిటల్ లో ఆరోగ్య పరిస్థితి చాలా బాగా లేనందున మా యొక్క ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున మా తల్లి ఆరోగ్యవిషయం మా వరంగల్ జిల్లా అధ్యక్షులు ముదురుకోల కృష్ణ కి తెలియపరచగా అతను వెంటనే స్పందించి టి పి ఎస్ ఎస్ సంస్థ డాక్టర్ గుడ్ల తిరుపతి కి నా ద్వారా రిక్వెస్ట్ లెటర్ పెట్టడం జరిగింది అట్టి విషయాన్ని మా అమ్మగారి ఆర్థిక పరిస్థితి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని డాక్టర్ గుడ్ల తిరుపతి టి పి ఎస్ ఎస్ బృందానికి తెలియపరచి నా యొక్క కుటుంబానికి ఈ రోజున హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తొమ్మిది వేల రూపాయలు నాకు డాక్టర్ గుడ్ల తిరుపతి ముదురుకోల వెంకటయ్య ఇవ్వడం జరిగింది కావున నాకు సహాయ సహకారం అందించిన టిపిఎస్ఎస్ బృందానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు ముదురుకోల కృష్ణ కి నా తరపున మా కుటుంబం తరపున వీరందరికీ శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నాను

# లోకల్ ఆటో యూనియన్ తరపున మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు






**సూర్యాపేట జిల్లా బ్యూరో, జూన్ 20 (తెలంగాణ పత్రిక):**

హుజుర్ నగర్ పట్టణంలో పాత బస్టాండ్ ఆవరణంలో మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు పుట్టినరోజు సందర్భంగా INTUC మం డల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి అధ్వర్యంలో INT UC అనుబంధ A1లోకల్ ఆటో యూనియన్ వారు మం త్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.యూనియన్ అధ్యక్షులు షేక్ రఫీ యూనియన్ జెండా ఆవిష్కరించారు అనంతరం INTUC నాయకులను శాలు వాలతో సన్మానించిన A1లోకల్ ఆటో యూనియన్ నాయకులు ఈకార్య క్రమాంలో INTUC నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య. INTUC బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్.. నాయకులు సలిగంటి జానయ్య. మద్దం నాగేందర్. యూని యన్ అధ్యక్షులు షేక్ రఫీ.ప్రదానకార్యదర్శి వెంకన్న . లింగరాజు కోళ్ళురి రాము తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశాగమన శుభాకాంక్షలు



**సూర్యాపేట జిల్లా బ్యూరో జూన్ 20 (తెలంగాణ పత్రిక ):**

అమెరికా పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకొని, నేడు ఇండియాకు తిరిగి విచ్చేయుచున్న శుభ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కారణమైన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే శ్రీ.గుంటకండ్ల జగదీశ్ రెడ్డి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపిన ములకలపల్లి రాంబాబు హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

# పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో వికలాంగులకు వృద్ధులకు వితరణ



**చర్ల జూన్ 20( తెలంగాణ పత్రిక)**

చర్ల మండల పరిధిలో ఉన్న కుదునూరు గ్రామంలో శుక్రవారం పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో కొంత మంది వికలాంగులకు, వృద్ధులకు వితరణ కార్యక్రమం నిర్వహించారు. వారికి ఈ సందర్భంగా బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి లక్ష్మణస్వామి కృష్ణ, శ్రీనివాసరావు, వాల్మీకి, అప్పన్న, దాసుబాబు పెద్ద మనస్సుతో దాతలు సహకరించారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ అధ్యక్షులు కోమగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు భూక్య, కిసాన్, బొక్క పున్నమయ్య, మారం ఈశ్వర్, రెడ్డి, బర్ల జాన్ కుమార్, కళావతి, కణుకు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తమ్మర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల కౌలు వేలంపాట.



కోదాడ : జూన్ 20 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ భూముల కౌలు వేలం పాటలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి తుమ్మల వెంకట చలపతి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బత్తినేని వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పాటలలో తోట దగ్గర 3 ఎకరాలను తూమాటి రామయ్య 1,లక్ష 32 వేలు, 6 ఏకరాలను సామినేని వెంకటేశ్వర్లు 2, లక్షల 69, వేలు సామినేని వెంకటేశ్వర్లు, 2 ఎకరాలు తోట బీడు1,లక్ష 7 వేలు, ఒక ఎకరము రావి కుంట చేను షేక్ రియాజ్ 33, వేల రూపాయలకు, రెండున్నర ఎకరాల మాగాణి షేక్ హుస్సేన్ 1, లక్ష 6, వేలకు రూపాయలకు పాడుకోవడం జరిగినది.ఇట్టి భూమి రెండు పంటలు రైతులు కౌలుకు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల రాధాకృష్ణ, రైతులు బొల్లు ప్రసాద్, కనకాల శ్రీధర్, బొల్లు నరేష్, కిరణ్ రెడ్డి, కే ఎన్ ఎన్ ప్రసాద్, తుమాటి రామయ్య, శ్రీనివాసరావు, సామినేని సుబ్బారావు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం



(తెలంగాణ పత్రిక)జూన్ 20 గరిడేపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరిడేపల్లి గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపును నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపును ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ముందుగానే గుర్తించి ఆరు నెలల పాటు మందులు వాడినట్లయితే వ్యాధి నయమవుతుందన్నారు. ముఖ్యంగా రెండు వారాల నుంచి దగ్గు ,బరువు తగ్గడం, ఆకలి మందగించడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం సారికలు పడటం వంటి లక్షణాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు .మరియు షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు ప్రతి ఆరు నెలలకోసారి తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయినట్లయితే వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు , పోషకాహార కిట్టును ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్ . అంజయ్య గౌడ్,ఎల్ టి ఉపేందర్, ఏఎన్ఎమ్స్ కవిత ,అంజలి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**- భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జి మానె రామకృష్ణ**

చర్ల జూన్ 20 (తెలంగాణ పత్రిక) బీఆర్ఎస్ పార్టీ మండల గ్రామ కమిటీ సమావేశాల్లో భాగంగా కుదునూరు గ్రామంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, అయినవోలు పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాచలం డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు మానె రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు అవుతున్న ఇంతవరకు మహిళలకు తులం బంగారం, రూ 2500, స్కూటీలు, గ్యాస్, పెన్షన్లు రూ 4000 ఇవ్వలేదని, ఏ ఒక్క హామీ కూడా అమలు చెయ్యని కాంగ్రెస్ పార్టీకి రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీర కోదండ రామయ్య, డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్, మండల యూత్ అద్యక్షులు అంబోజీ సతీష్, పార్టీ సీనియర్ నాయకులు నేతాని రాము, అయినవోలు జగదీష్, పంజా రాజు, తడికల బుల్లేబ్బాయి, ఎడ్ల రాందాస్, కుంజా చంటి, కుంజా కమల, సిద్ధి సంతోష్, విజయ్, మేడి నరసింహారావు, బీఆర్ఎస్ నాయకులూ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

తెలంగాణ పత్రిక,మంచిర్యాల జిల్లా స్టాఫర్, జూన్ 20 పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీవక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై డి.సి.పి. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ అశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజన్న మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, జిల్లా ఆబ్కారీ మధ్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు వెంకటేశ్వర్లు, రవికుమార్, మానసిక వైద్య నిపుణులు డా? సునీల్ కుమార్ లతో కలిసి జిల్లా అధికారులతో. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 26న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 21న యోగా డేలో భాగంగా" సేవోటు డ్రగ్స్. -సే ఎస్ టు యోగా" నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన శిబిరాలు నిర్వహించాలని, 22న హైరిస్క్ జోన్స్, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు, 23వ తేదీన మొక్కలు నాటడం, 24, 25 తేదీలలో విద్యార్థినీ, విద్యార్థులు, యువతను భాగస్వామ్యులను చేస్తూ అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 26వ తేదీన జిల్లా స్థాయిలో మిషన్ పరివర్తన స్టాల్స్ ఏర్పాటు, రాజకీయ నాయకులు, విద్యార్థులు సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించి జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా చేపట్టే కార్యక్రమాల సంబంధిత ఫోటోలు, వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్-పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు, మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహరీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అబ్కారీ మధ్యనిషేధ శాఖ ఆధ్వర్యంలో 409 కేసులు నమోదు కాగా 334 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, బెల్ట్ షాపులు, గురుండా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమం సంబంధిత కరపత్రాలు, గోడప్రతులను ఆవిష్కరించారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మాదక ద్రవ్యాల సంబంధించి 2025 సంవత్సరంలో 33





కేసులు నమోదు కాగా 114 మంది అరెస్టు అయ్యారని, మాదకద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రధానంగా డ్రగ్స్ ఉత్పత్తి, రవాణాను అరికట్టడంలో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా చెక్ పోస్ట వద్ద విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్ ఇన్స్ పెక్టర్ జిల్లాలోని మందుల దుకాణాలను అకస్మిక తనిఖీలు నిర్వహించి సరైన అనుమతులు లేని దుకాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన లేకుండా మందులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా... ఇండ్ల పట్టాల పంపిణీ.!







**- సిద్దిపేట జిల్లాలో ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 20 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంజూరి పత్రాలను జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట,దుబ్బాక నియోజకవర్గంలో శుక్రవారం లబ్ధిదారులకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగ అందించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగ సిద్దిపేట పట్టణంలోని కొండా భూదేవి గార్డెన్స్ లో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని సిద్దిపేట పరిధిలో గల మండలాలతో పాటు పట్టథ్న లో బిడ్డ ఇందిరమ్మ గృహాల 2వ విడత 2840 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బీద ప్రజలకు ఉపయోగపడే పథకాలు తెస్తామని ఎన్నికలప్పుడు మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 8 లక్షల కోట్ల అప్పు ఉన్నపటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఆ రోజుల్లో ఇందిరమ్మ గరీబీ హటావో అనే నినాదంతో పేదరిక నిర్మలన పథకాలను తీసుకువచ్చిందన్నారు. 12 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ పేరుతో ఇల్లు ఇచ్చాము... ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో ఇల్లు కట్టుకోవాలనే ప్రజల ఆలోచనల ప్రకారం లబ్ధిదారులకే ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి అందిస్తున్నామని చెప్పారు. దళితులకు అదనంగా మరో లక్షా అనగా ఆరు లక్షలు ఇస్తామన్నారు. 400 నుండి 600 చదరపు ఫీట్లలోపు ఇండ్లు నిర్మించుకోవాలని... జిల్లాకు 12 వేల ఇండ్లు మంజూరు చేశామని... సిద్దిపేట నియోజకవర్గంకు 3000 ఇండ్లు మంజూరు చేసాము. ప్రతీ సంవత్సర 3500 ఇండ్లు చొప్పున అందరికి ఇస్తామని... అవసరమైతే జిల్లాకు ఎక్కువ వచ్చేలా సీఎంతో మాట్లాడుతామని తెలిపారు. రైతులకు ఉచితంగా కరంట్ అందిస్తున్నామని...200 యూనిట్ల వరకు ఉపయోగిస్తున్న 1 లక్షా 78 వేల గృహాలకు జిల్లాలో ఉచిత కరంట్ ఇస్తున్నామని తెలిపారు. ఆ రోజుల్లో దీపం పథకం ద్వారా గ్యాస్ ఇచ్చామని, మహిళలు కోట్ల రూపాయల ఉచిత బస్ ప్రయాణం చేశారని ...23 వేల కోట్ల రూపాయలు రైతు ఋణమాఫీ చేస్తామన్నారు. భాగంగా 10 వేల కోట్ల రైతు భరోసా సాయం వారం రోజుల్లో పడుతుందని చెప్పారు. కోవిడ్ సమయంలో వైద్యానికి పేద ప్రజల పడ్డ కష్టాలను చూసి ప్రభుత్వం రాగానే సీఎం ప్రత్యేక చొరువతో10 లక్షల వరకు పెంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అదనంగా ఖర్చు ఐతే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నామన్నారు. 200 కోట్లతో జిల్లాకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారనట్టు తెలిపారు. రూ.500 బోనస్ తో సన్నవడ్లను పండించిన రైతులకు లబ్ధి చేకూర్చుతున్నామని చెప్పారు. రాజీవ్ యువకిరణం పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తామన్నారు. రూ.1 లక్షా 70 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు వస్తున్నాయని.. వాటితో యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. జిల్లాలో అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తామని, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారు. ప్రజాపాలన అంటేనే ప్రజలకు మంచి పాలన అందించడం కాబట్టి... ప్రభుత్వం ప్రజలకు మంచిపాలనా అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కే. హైమవతి మాట్లాడుతూ ఇల్లు అనేది గౌరవానికి చూచిక..అడుగగానే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపినికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జీ మంత్రి వివేక్ ధన్యవాదములు తెలిపారు. జిల్లా మొత్తం 12500 ఇండ్లు మంజూరు కాగా సిద్దిపేట నియోజకవర్గంలో 3000 పైగా ఇండ్లు మంజూరయ్యాయని, రేపటినుండి ముగ్గు పోయించుకొని 6 నెలల్లో పూర్తి చేసుకోని గృహప్రవేశం చేసుకోవాలని...ఇండ్ల నిర్మాణానికి అయ్యే బిల్లులు సమయానికి వచ్చేలా అధికారులతో సమీక్షిస్తూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, సిద్దిపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు, వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, సిద్దిపేట ఆర్డీఓ సాధానందం, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెం గ్రామంలో 100 కెవి ట్రాన్స్ఫార్మర్ నూతన ఏర్పాటు







(తెలంగాణ పత్రిక) జూన్ 20 గరిడేపల్లి:గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ చాంద్ మియా ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి కీతవారిగూడెం గ్రామంలో గత 5సంవత్సరాల నుండి లో వోల్టేజ్ సమస్య ఉన్నందున అట్ట సమస్యను ప్రియతమ నాయకులు రాష్ట్ర భారీ నీటి సరఫరా మరియు పౌరసరఫర శాఖ మంత్రివర్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి 100 కెవి ట్రాన్స్ఫారంను మంజూరు చేయించినారు. తేదీ అనగా 20-06-2025 ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 100 కెవి ట్రాన్స్ఫారం నూతనంగా పారంభించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని సుబ్బయ్య,షేక్ మీరా,టి కృష్ణమూర్తి, ఎం రామూర్తి,బొల్లుపల్లి సైదులు, ముత్తినేని కోటేశ్వరరావు, కొమరాజు నాగయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, బండారు అంజయ్య, కడప అంజయ్య, వరి కప్పల శ్రీను, రేఖ బక్కయ్య, పటాన్ మదర్, మంగళగిరి కృష్ణ, గుండు సైదులు, చింతకాయల సైదులు,బొమ్మ కంటి వెంకన్న, చనగాని వెంకన్న, ముత్తినేని సురేష్, జుట్టుకొండ అంజయ్య, ముత్తినేని సోమయ్య,వరికుప్పల నవీన్, పిడమర్తి రవి, గూడెపు బక్కయ్య,అమరవారపు వెంకన్న, అమరవరపు సుధాకర్, చెరుకుపల్లి వెంకటేశ్వర్లు,షేక్ జానీ గూడెపు శ్రీను, బాద నర్సయ్య,దొంతగాని అంజయ్య,బొమ్మకంటి లింగస్వామి,గన్న చంద్రయ్య, ముమ్వ నాగయ్య, చిన్నగాని మట్టయ్య, ఉపేందర్, కరెంటు డిపార్ట్మెంట్ మరియు అసిస్టెంట్ లైన్మెన్ కుంతి వెంకయ్య హెల్పర్ వెంకన్న మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ వలన కలిగే నష్టాల పై అవగాహన సదస్సు

**- కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.**




వాజేడు (తెలంగాణ పత్రిక )జూన్ 20.వాజేడు మండల కేంద్రంలోని ములకలపల్లి గ్రామంలో పిల్లల తల్లిదండ్రులపై కాఫె డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వలన జరిగే నష్టాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాక్టర్ బ్రాండ్ ఐ ఐ ఎల్ కంపెనీ , ఎస్ భార్గవ్ చారి. హాజరై మాట్లాడుతూ ఈ రోజులలో ఎక్కువ మంది యువత, యువకులు, గానీ, పెద్దవాళ్లు కానీ ఎక్కువసేపు మొబైల్ ఫోన్లు వైపు చూస్తూ ఉండటం వలన కళ్ళు ఒత్తిడికి గురవుతాయి మరియు డిజిటల్ ఐ సింద్రోమ్ కు దోహదం చేస్తుంది. ఇది డిజిటల్ డిస్ప్లే పై ఎక్కువసేపు దృష్టి పెట్టడం వలన బ్లింక్ రేట్ ను తగ్గించటం వలన కంటి అలసట, కుడి కళ్ళు, తలనొప్పి మరియు కంటి చూపుకు దారి తీస్తుంది అని వివరించడం జరిగింది. ఈ రోజుల్లో ఎక్కువగా యువత యువకులు సోషల్ మీడియా మరియు గేమింగ్ యాప్ లతో సహా మొబైల్ ఫోన్లు అధికంగా ఉపయోగించటం వలన మానసికంగా ఒత్తిడికి ఏర్పడుతుంది. ఎక్కువసేపు మొబైల్ చూడటం వలన నీరసం మరియు నిద్ర ఆటంకాలకు కారణం అవుతుంది, మానసిక ఆరోగ్యం పై ఎక్కువ ప్రభావం చూపుతుంది ఎక్కువసేపు ఫోన్లు చిన్నపిల్లలకు ఇవ్వటం వలన కంటిచూపు వినికిడి లోపం గుండె జబ్బులు ఎక్కువగా వస్తాయని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. పిల్లలకు చదువు ముద్దు, మొబైల్ వద్దు అని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ సదస్సుకు 65 మంది హాజరైనారు . వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, యానిమేటర్ పి స్వరూప, సిహెచ్ రమాదేవి, సిహెచ్ భాస్కర్, కే ప్రసాద్, గ్రామ పెద్దలు యువత యువకులు మహిళలు పాల్గొనడం జరిగింది.

# ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

**-కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక)ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు శుక్ర,శని, రెండు రోజుల పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటిస్తారని, ఎస్సీ,ఎస్టీ ల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు విన్నవించి , పరిష్కారం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు శనివారం ఉదయం పది గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచారాల కేసులు,పరిహారం,ఎస్సీ ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు, కులాంతర వివాహం ప్రోత్సాహకాలు,మొదలగు విషయాలపై దరఖాస్తు చేసుకొని, సమస్యలు పరిష్కారం చేసుకొవాలని ఆయన కోరారు.యోగం చేసుకోవాలి..

# చెరువులను నింపేందుకు అధికారులు సర్వే



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 20 కథలాపూర్ మండలం తకళ్ళపల్లి గ్రామ శివారులోని చెరువులను నీటితో నింపేందుకు నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేపట్టారు తకల్లపల్లి గ్రామ శివారులోని పాడి చెరువును ఎస్సారెస్పీ వరద కాలువ నీటితో నింపేందుకు ఉదకమ్మ చెరువు నుంచి పాత చెరువు నింపేందుకు ఇందుకోసం పైప్లైన్ ఏర్పాటుకు అధికారులు సర్వే చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు రాజు, ప్రియతమ రాజు ,కాంగ్రెస్ నాయకులు లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బోథ్ మోడల్ పాఠశాల అక్రమాలను అరికట్టాలి



బోథ్, జూన్ 20,తెలంగాణ పత్రిక బోథ్ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో సీట్ల కేటాయింపులో అవకతవకలు వచ్చాయని టీజీవిపి దృష్టికి వచ్చిందని ఈ విద్యా సంవత్సరంలోనైనా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను టీజీవిపి నాయకులు డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పాఠశాలకు సంబంధించిన కొంతమంది సిబ్బంది డబ్బులు తీసుకొని సెకండ్ లిస్టులో థర్డ్ లిస్టులో సీట్లు ఇప్పిస్తామని ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఈ విషయం లో ఉన్నత అధికారులు విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లిస్టులో వచ్చిన విద్యార్థులకు మాత్రమే సీట్లు కేటాయించాలని ఎవరైనా విద్యార్థి రాకపోతే ర్యాంకు ప్రకారం తదుపరి విద్యార్థికి సీటు కేటాయించాలని అన్నారు.అలాగే వివరాలు నోటీస్ బోర్డులో ఉంచాలని, అవకతవకలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కో కన్వీనర్ ఉల్లెంగుల సతీష్. భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జాతీయ సమ్మె నోటీసు దోమకొండ టేలిపోన్ మేనేజర్ అందజేత



కామారెడ్డి ,జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జూలై9న కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకో వస్తున్న కార్మిక వ్యతిరేక చట్ట కు వ్యతిరేకంగా జరిగే జాతీయ సమ్మె లో దోమకొండ టేలిపోన్ బీడీ కార్మికులు పాల్గొంటారు, అందుకని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ, సమ్మె నోటీసు మేనేజర్ కి శు క్రవారం అందజేసినట్లు బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్ధ రాములు తెలిపారు బీడీ పరిశ్రమ పై,ఆంక్షలు ఎత్తి వేయాలని, జి,యస్, టీ,ని తొలగించాలని, కొప్టా చట్టం ను రద్దు చేయాలని,బీడీ పరిశ్రమలో పనిచేయు,అందరికి,కేంద్ర ప్రభుత్వం,10,వేల, జీవన భృతి ఇవ్వాలని,రిటైడ్ అయిన బీడి కార్మికులకు 9000,రూ,పెన్షన్ ఇవ్వాలని,నాలుగు కోడ్లను రద్దు చేయాలని, తదితర డిమాండ్ల సాదనకై జూలై,9,న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని, కార్మిక వర్గం కు,పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్ధిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నగరపు యెల్లయ్య,టేలిపోన్ బీడీ సెంటర్, ప్యాకర్లు, జగదీష్, టేకేదార్లు,శంకర్,ప్రవిణ్,సిద్ధిరాములు, నరేష్, జాని,తదితరులు ఉన్నారు,

# లక్ష్మీపూర్ గ్రామానికి లైబ్రరీ, ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరు

**- చేయాలని వినతిపత్రం అందించిన రాపాక ప్రవీణ్**



కరీంనగర్ టౌన్, జూన్ 20(తెలంగాణ పత్రిక) మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ లక్ష్మీపూర్ గ్రామంలో గ్రంథాలయం, ఓపెన్ జిమ్ సెంటర్ ను మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్ సీనియర్ నాయకులు ఉప్పు రవీందర్, బండారి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక) ఆలేరు పట్టణం లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం కోసం చెక్క నవ్య శుక్రవారం రోజు ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు.సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి,సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్,ఎం ఎస్ విజయ్ కుమార్,కందగట్ల నరేందర్,సుధగాని విజయసాగర్,దూడల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే రత్న ప్రసాద్



సంగారెడ్డి జూన్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని ప్రిన్సిపల్ రత్న ప్రసాద్ తెలిపారు. సంగారెడ్డి లోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడ పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, మరియు మానసిక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడలు అంటే ఏదో ఒక రకమైన వాలిబాల్ గాని ఫుట్బాల్ గాని, కబడ్డీ గాని, ఇక ఆడపిల్లలకు వస్తే కుర్చీ పోటీలు మరియు తాడు దూకుడువంటి, చెక్క బిళ్ళల వంటి పోటీలు ఏకాగ్రతను మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని ఆయన తెలిపారు. ప్రతి వారిలో ఒక విశ్వాసం ఏకాగ్రత ఉన్నప్పుడే వారు మానసికంగా చదువుకోబడతారని ఆటలతో పాటు విద్యలోనూ ముందంజలో ఉంటారని ఆయన తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

# బిటిఎస్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**- ఎంపీ సురేష్ శెట్కార్ కు వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి**




కామారెడ్డి ,జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బి టి ఎస్ చౌరస్తా వద్ద దోమకొండ బీబీపేట వెళ్లే నేషనల్ హైవే లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయుటకు కృషి చేయాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ కి దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో దిశ సమావేశానికి హాజరైన ఎంపీ సురేష్ షెట్కర్ను కలసి వినతి పత్రం అందజేశారు. బిటిఎస్ నుండి దోమకొండ బీబీపేట దుబ్బాక మాచరెడ్డి బిక్కనూరు సిద్దిపేట నిజాంపేట ఘాంపల్లి, వేములవాడ గంభీరావుపేట సిరిసిల్ల నుంచి హైదరాబాద్, కామారెడ్డి వెళ్లే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని, కామారెడ్డి వెళ్లాలంటే టోల్ గేట్ వద్దకు వెళ్లి తిరిగి ప్రయాణం చేయవలసి వస్తుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందువలన విలువైన సమయాన్ని కోల్పోవడంతో పాటు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి చిన్నదిగా ఉండడంతో లారీలు బస్సులు ఇతర భారీ వాహనాలు వెళు ్లటకు అనువుగా లేదని, అందువలన వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బ్రిడ్జి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు తమరు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీకి జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, జనరల్ సెక్రెటరీ తాటిపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం పద్మశాలి అధ్యక్షులు కొక్కుల సత్తయ్య



గొల్లపల్లి జూన్ 20 తెలంగాణ పత్రిక గొల్లపల్లి మండలం లోని రాపల్లి పట్టణ పద్మశాలి అధ్యక్షులుగా కొక్కుల సత్తయ్య ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులు కొక్కుల శ్రీనివాస్, గాజంగి చంద్రయ్య, వీరబత్తిని సుకుమార్, కొక్కుల భీమయ్య కోశాధికారి కొక్కుల బుచ్చయ్య అధ్యక్షులు సత్తయ్య మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఐక్యత అభివృద్ధి కొరకు సేవా చేస్తానని అన్నారు ఈ ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బాంధవులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం




అడవిదేవులపల్లి/ జూన్ 20/తెలంగాణ పత్రిక: దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో అడవిదేవులపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమంలో బాగంగా దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఒ యన్ చంద్ర కళ మాట్లాడుతూ కిశోర బాలికలకు పోషకాహారం, వ్యక్తి గత పరిశుభ్రత,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , బాల్యవివాహాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వివరించడం జరిగింది .బాలికలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ సి.హెచ్ నాగరాణి ,ఐసిపియస్ రమణి,కెజిబివి యస్ఒ నాగలక్ష్మి, యమ్ యల్ హెచ్ పి బేబీ ,హైస్కూల్ టీచర్ రేణుక,ఎఎన్ యమ్ ముత్యాలమ్మ కెజిబివి స్టాఫ్ కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

# రైతుల కోసం రహదారి ఏర్పాటు చేసిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్...

**- ప్రజాసేవే ధ్యేయంగా ముందడుగు వేస్తున్న ప్రశాంత్ పటేల్..**





వీణవంక ప్రతినిధి, జూన్ 20( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో ఆరుగాలం కష్టపడి శ్రమించే రైతన్నలు ప్రతినిత్యం పంట పొలాలకు వెళ్లేందుకు బురదమయమైన మార్గము గుండా వెళుతుండడంతో వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ ముందడుగు వేశాడు.వీణవంక మండలంలోని లస్మక్క పల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు. ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి,సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్, రాజిరెడ్డి, కుమార్,కొండల్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో మంత్రి వాకిటి శ్రీహరికి ఘనంగా సన్మానం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆత్మకూర్ జూన్ 20: మక్తల్ సభ్యులు వాకిటి శ్రీహరి నీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు అమరచింత మండల ప్రజలు మంత్రివర్యులు వాటి శ్రీహరిని కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచార పేలుస్తూ ఊరేగింపులతో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి భగత్ సింగ్ విగ్రహం మీద నుండి వచ్చి హై స్కూల్ గ్రౌండ్'లో బహిరంగ సభ కు ఆయన ఆహ్వానించారు ఈ ఊరేగింపులో వారితోపాటు రాష్ట్ర కల్లుగీత కార్మిక డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ ఉన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎస్సై బి సురేష్, సిఐ శివకుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, తదితరులు

## అత్యవసర సమయంలో మాత్రమే 100కు డయల్ చేయాలి

**- ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి**




నర్సంపేట జూన్ 20 తెలంగాణ పత్రిక దుగ్గొండి మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుందిదుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజాసేవలో పోలీస్ నిత్యం 24 గంటలు అందుబాటులో ఉండి చట్టానికి లోబడి సేవలందిస్తామని రావుల రణధీర్ తెలిపారు, చట్టానికి లోబడి నియమ నిబంధనలు పాటిస్తూ పోలీస్ లు ప్రజల కోసమే, ప్రజల్లో భాగమై పనిచేస్తుందని అన్నారు. అత్యవసర సమయంలో మాత్రమే పోలీస్ సేవల.కోసం ఉపయోగించాల్సిన 100 డయల్ అనేకమంది తమ ఇష్టరీతిలో అనవసరానికి వాడుకుంటూ పోలీసులను ఇబ్బంది పెట్టకూడదని సూచించారు. ఎవరికైతే వాస్తవంగా పోలీస్ సాయం అవసరం ఉందనే వారు మాత్రమే ఎమర్జెన్సీ సేవలకు 100 డయల్ చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. సివిల్ సమస్యలతో పాటు భూ సమస్యల వివాదాలలో పోలీస్ తల దూర్చదని కోర్టులో గాని,గ్రామ పెద్దల సమక్షంలో కానీ పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాల్లో నిషేధిత గుట్కాల వ్యాపారులపై చట్టరీత్యాచర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ముందస్తు చర్యలు



కామారెడ్డి ,జూన్ 20 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అంబేద్కర్ నగర్ నుండి కార్తికేయ నగర్ కు వెళ్లే దారిలో నాచారం పెద్దనాలపై కొత్తగా నిర్మించిన వంతెన నిర్మాణ సమయంలో నాలా పక్కనే ఉన్న పోచమ్మ గుడి ముందున్న నాలా యొక్క రిటైనింగ్ వాల్ కూలిపోవడం జరిగింది. కూలిన రిటైనింగ్ వాల్ స్థానంలో ఆర్ సీ సీ రిటైనింగ్ వాల్ నిర్మించడం జరిగింది రాబోయే బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని గుడి చుట్టూ ఏర్పడ్డ గుంతలను పూడ్చి చుట్టూ సిమెంట్ ఫ్లోరింగ్ చేయాలని అధికారులకు కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సూచించడం జరిగింది. అలాగే పండుగ లోపల వంతెన ఇరువైపులా రోడ్లు పూర్తి చేయాలని వంతెన పై నుండి రాకపోకలు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

**- భూ భారతి చట్టం అమలు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, జూన్ 20 ( తెలంగాణ పత్రిక ) ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,భూ భారతి చట్టం క్రింద జిల్లాలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం మీద దాదాపు 15 వేల వరకు వివిధ భూ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా దరఖాస్తులను పక్కన పెడితే 10 వేల దరఖాస్తులు ఉంటాయని, రాబోయే 45 రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు పరిష్కారానికి మండలంలో తహసిల్దార్ బాధ్యత వహించాలని, ఏం దరఖాస్తు కూడా నోటీస్ లేకుండా పరిష్కరించవద్దని, ప్రోసిడ్యూరల్ ల్యాప్స్ చేయవద్దని అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని, అనవసరంగా దరఖాస్తులను తిరస్కరించవద్దని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంతగా వరకు దరఖాస్తు పరిష్కారానికి మెగ్గు చూపాలన్నారు.ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తుల సంఖ్య ఆధారంగా జూన్ 23 నుంచి ఆగస్టు 14 వరకు రోజుకు ఎన్ని పరిష్కారం కావాలి, ఎన్ని బృందాలనం ఏర్పాటు చేసుకోవాలో ప్లాన్ చేసుకోని, అందుకు అనుగుణంగా బాధ్యతలను సిబ్బంది కేటాయించాలన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు మనం పరిష్కారం చూపలేని పక్షంలో దానికి గల కారణాలను తెలియజేస్తూ స్పష్టంగా జవాబు రాయాలని, దరఖాస్తుదారుని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే ధోరణి ఉండవద్దని అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు వాటికి గల కారణాలను తెలియజేస్తూ ఎక్సెల్ షీట్ తయారు చేయాలన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలు జర్గకుండా చర్యలుతీసుకోవాలన్నారు.అనంతరం మండలాల వారీగా భూ భారతి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి అనుసరించే కార్యచరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్,ఎ ఓ శ్రీనివాస్ ,సి సెక్షన్ సూపర్డెంట్ ప్రకాష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 28 మందికి జరిమానా,జైలు శిక్షలు.

**- రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తికి 3000 జరిమానా, పది రోజులు జైలు శిక్ష.**
**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.**
**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**

వేములవాడ, జూన్,20, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 28 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 28 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారుజైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు13 మందికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు జరిమానా.ఒక వ్యక్తి రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన దానికి అతనికి 3000 పైన మరియు పది రోజులు జైలు శిక్ష.ముగ్గురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు మరియు మూడు రోజుల జైలు శిక్ష.ఒక వ్యక్తికి 3000 ఫైన్ మరియు ఐదు రోజులు జైలు శిక్ష. ఆరుగురికి ఒక్కొక్కరికి 4000 ఫైన్ మరియు నాలుగు రోజుల జైలు శిక్ష.నలుగురికి ఒకరికి 3000 పైన మరియు రెండు రోజుల జై శిక్ష జైలు శిక్ష.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని




అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భవిత సెంటర్ లను సమర్థవంతంగా నిర్వహించిలి...

**- జూలై చివరి నాటికి భవిత సెంటర్ లలో మౌలిక సదుపాయాల కల్పన పూర్తి**
**- భవిత సెంటర్ లో కనీసం 15 మంది దివ్యాంగ పిల్లలు ఉండాలి**
**- పిల్లల రవాణా కోసం అవసరమైతే ఆటో, ఇతర వాహనాల ఏర్పాటు**
**- భవిత సెంటర్ నిర్వహణ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 20 ( తెలంగాణ పత్రిక ) దివ్యాంగ విద్యార్థులు చదువుకునే భవిత సెంటర్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భవిత సెంటర్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి భవిత సెంటర్లో అందుబాటులో ఉన్న విద్యార్థుల సంఖ్య, వసతులు, చేయాల్సిన మరమ్మత్తులు , తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, దివ్యాంగులైన పిల్లలకు బోధన అందించే భవిత సెంటర్ లలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టి జూలై చివరి నాటికి పూర్తి చేయాలన్నారు.భవిత సెంటర్ లలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రతి కేంద్రం దగ్గర విద్యార్థుల సంఖ్య పెరగాలని, అవసరమైతే విద్యార్థుల రవాణా కోసం ఆటో ఏర్పాటుకు నిధులు కూడా మంజూరు చేస్తామని, ప్రతి భవిత కేంద్రంలో 15 కంటే తక్కువ ఉండటానికి వీలు లేదన్నారు. ప్రతి సెంటర్ ను 5 నుంచి 10 లక్షలు ఖర్చుచేసి బాగు చేస్తున్నామని, భవిత సెంటర్ కు వచ్చే దివ్యాంగులైన పిల్లలలో స్పష్టమైన మార్పు కనిపించాలని, వినూత్న పద్ధతిలో దివ్యాంగ పిల్లలకు అర్థమయ్యేలా బోధన చేయాలని



అన్నారు. ప్రతిరోజు భవిత సెంటర్ లలో విద్యార్థుల ఆఖరి శాతం, ఎటువంటి ఆక్టివిటీస్ చేస్తున్నారో వివరిస్తూ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలి

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 20, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యోగ డే ఎల్బీనగర్ స్టేడియంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో యోగా గురువులు మరియు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన యోగా శిక్షకులు గుల్ మోర్ పార్క్ పతాంజలి ఉచిత యోగా గురువులు నూనె సురేందర్ గురూజీ గారెల వెంకటేష్ గురూజీ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొనడం జరిగింది .ఈ సందర్భం పురస్కరించుకొనిబేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి ఒక్కరూ తప్పనిసరి యోగ తమ ఇంటిలో అయిన చేయాలి అని చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. ఆరోగ్యం ఉంటే మనం సుఖంగా బ్రతుకుతాం. అందుకని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. ప్రతిరోజు 24 గంటల లో ఒక గంట మన ఆరోగ్యం కోసం యోగాకు కేటాయించాలి అని తెలపడం జరిగింది. యువత ఫోన్లు మరియు మిగతా వ్యసనాలకు బానిసలు కాకుండ వ్యాయామము నడక యోగ వైపున దృష్టి మళించాలని అని పేర్కొన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి అని అన్నారు జూన్ 21న ఉదయం 6 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు ఇంటర్నేషనల్ యోగ డే గుల్మోర్ పార్క్ లో జరుగుతుంది కాబట్టి చుట్టుపక్కల ఉన్న ప్రాంత ప్రజలు నేతాజీ నగర్ గుల్మోర్ పార్క్ ప్రజలు ఆదర్శనగర్ ప్రజలు బాపూనగర్ ప్రజలు శేరిలింగంపల్లిలో ఉన్న వివిధ ప్రాంతాల ప్రజలందరూ , తప్పనిసరి పతాంజలి ఉచిత యోగ ఇంటర్నేషనల్ డే కార్యక్రమంలో పాల్గొని యోగా గురువులు చెప్పే ప్రతి విషయాన్ని విని మనము ఆచరించాలని మన ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు భేరి రామచందర్ యాదవ్ ఈ కార్యక్రమంలో యోగా గురువులు నూనె సురేందర్ గురూజీ గారెల వెంకటేష్




గురూజీ బిల్డర్ వెంకటేశ్వర్లు, సినిమా ప్రొడ్యూసర్ రాజేంద్రప్రసాద్, సాయినాథ్, నాగరాజు, బాలకృష్ణ రెడ్డి, కిమ్ చంద్ హరి ఓం, తివారి జి, గాయత్రి, విజయ, ఉదయ్ కుమారి, రమాదేవి, రాధ, పద్మ, రాధా రాణి రెడ్డి, మమత, అమృత, సాయి ప్రియ, గోపి, యువత ప్రసాద్, గణేష్, మరియు యోగా శిక్షకులు పెద్ద ఎత్తున తరలి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## నూతన ఎస్సైని కలుసుకున్న జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి



వీణవంక ప్రతినిధి, జూన్ 20( తెలంగాణ పత్రిక) వీణవంక మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన కరీంనగర్ జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి, శుక్రవారం ఇటీవలే నూతనంగా బాధ్యతలు ఎస్సై ఆవుల తిరుపతిని కలుసుకొని, పూల గుచ్ఛములు అందజేస్తూ, మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## వెల్దుర్తిలో హనుమాన్ దేవాలయ నాలుగో వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు



వెల్దుర్తిమండలం, జూన్, 20 (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన హనుమాన్ ఆలయనాలుగో వార్షికోత్సవాన్ని శుక్రవారం పురోహితులుయమవరం వెంకటేశ్వర శర్మ వేదిక నిర్వహణలోపురోహితులు గిరీశ్వర శర్మ విజయమోహన్ శర్మాలు ఆలయ ప్రాంగణంలో గణపతిపూజశివపంచాయతనదేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు ఆంజనేయ స్వామికి చందనం పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాగ్యమ్మ మాజీ సింగల్ విండో చైర్మన్లు సంజీవ గౌడ్, శేఖర్ గౌడ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్ బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ శ్రావణ్ కుమార్ బిక్షపతి గౌడ్ తిరుపతి రెడ్డి సుధాకర్ గుప్తా నరేందర్ గుప్తా మరియు భక్తులు పాల్గొన్నారు

## ఓదెల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ గడ్డం వంశీ



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 20 ( తెలంగాణ పత్రిక ) పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు ,పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి చర్చిస్తామని హామీ ఇచ్చారు. తాను తన తండ్రి మంత్రి వివేక్ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని , ఎంపీ ఫండ్స్ నుండి ఆలయనికి నిధులు మంజూరు చేస్తామని రైల్వే స్టేషన్ అభివృద్ధి , పలు రైలు ఆగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ అల్లం సతీష్ పాచిమాట్లా శ్రీనివాస్ బండి సది వంగ రవీందర్ సతురి రవి వెంకట్ రెడ్డి సురేష్ గుండేటి రాహుల్ ప్రభాకర్ రాజేష్ ఆవుల ముత్తయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కాస్మెటిక్ సర్జరీ వికటించి గాయని మృతి

సౌందర్యాన్ని ఇనుమడింపజేసుకునేందుకు చేసిన కాస్మెటిక్ సర్జరీ వికటించి, మొజాంబిక్‌కు చెందిన ప్రముఖ గాయని, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అనా బార్బరా బుబ్లిని (31) టర్కీలో మృతి చెందారు. ఇస్తాంబుల్‌లోని టూసా ఆసుపత్రిలో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే, రొమ్ముల పరిమాణం పెంచే సర్జరీ, లైపోసక్షన్, ముక్కు సర్జరీల కోసం బుబ్లిని ఇస్తాంబుల్ వచ్చారు. ఉచితంగా ఈ సర్జరీలు చేసి, అందుకు ప్రతిఫలంగా తమ క్లినిక్‌ను ప్రచారం చేయించుకునేందుకు ఆసుపత్రి యాజమాన్యం ఆమెతో ఒప్పందం కుదుర్చుకుంది.అయితే, శస్త్రచికిత్స జరిగిన కొన్ని గంటల్లోనే బుబ్లినికి గుండెపోటు రావడంతో ఆమె

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దా పీట...

**- గ్రామీణ క్రీడాకారులను వేలికి తీయడానికే సీఎం కప్**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- సిరిసిల్ల లో ఆర్చరీ అకాడమీ ప్రారంభించిన ప్రభుత్వ విప్, శాప్ చైర్మెన్**
**- వేములవాడ మినీ స్టేడియం పనులు ముడాపల్లి లో స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన విప్, శాప్ చైర్మెన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 20 ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో ఆర్చరీ అకాడమీ ప్రారంభించారు.వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం పనులు,సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ ఘాట్ వద్ద, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు.మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియంలో నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడ%శీ% జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్చరీ అకాడమీనీ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.ప్రజా ప్రభుత్వంలో కోరుట్ల,వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో 5 ఎకరాలు స్టేడియం నిర్మాణం కోసంమంజూరి చేయడం జరిగిందన్నారు.ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నా గ్రు. అనంతరం శివ సేన రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి అన్నారు.గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు. వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు.

# రైతన్నలకు మద్దతుగా రాష్ట్ర సర్కార్...

**- సాగుకు సన్నద్ధం.. ప్రభుత్వ సాయం**
**- ఖరీఫ్ పంటలకు ఆర్థిక భరోసా**
**- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు**
**- ఇప్పటిదాకా 1,17,858 మంది అన్నదాతలకు రూ.120 కోట్ల లబ్ది**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 20 అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నది. ఇప్పటికే రుణమాఫీ చేయగా.. సన్నాలకు బోనస్ అందిస్తున్నది. అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నది. ఖరీఫ్ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతుండగా.. రాష్ట్ర సర్కార్ ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నది.

**అన్నదాతలకు అండగా..**

ప్రజా ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నది. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 1,87,660 ఎకరాల్లో వరి, 51,460 ఎకరాల్లో పత్తి, 1,600 ఎకరాల్లో మొక్క జొన్న, 1,155 ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 2,48,273 ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు సమాయాత్తమవుతున్నారు. ఖరీఫ్ పంటలు సాగు ఆర్థిక అవసరాలు తీర్చేందుకు రైతు భరోసా కింద అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నది ప్రజా ప్రభుత్వం. జిల్లాలోని మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నది. నకిలీ విత్తనాల నివారణకు దాడులు చేయిస్తున్నది. 6,645 మెట్రిక్ టన్నుల యూరియాను.. అలాగే విత్తనాలు అందుబాటులో పెట్టింది.

**రైతులకు రూ. 370 కోట్ల రుణమాఫీ..**

సాగులో నూతన పద్ధతులు, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు ముగింట్లో శాస్త్రవేత్తల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 46,535 మంది రైతులకు 370 కోట్ల 86 లక్షల రుణ మాఫీ చేసింది.

**ముందస్తుగానే కొనుగోళ్లు పూర్తి..**

రైతుల ఆరుగాలం కష్టం ప్రకృతి వైపరిత్యాలతో దెబ్బతిని నష్టపోవద్దనే ఉద్దేశంతో జిల్లాలో ముందస్తుగానే 244 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 44,767 మంది రైతుల నుంచి రూ.624 కోట్ల విలువైనది సేకరించారు.

**ఎలాంటి పరిమితులు విధించకుండా..**

జిల్లాలోని 13 మండలాల్లోని 1,17,858 మంది రైతులకు 119,46,81,630 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసా ను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్మించినట్లు స్పష్టం చేశారు.

**రైతు భరోసా పడింది.. రుణమాఫీ అయింది..**

– షేరి స్వామి, హన్మాజీపేట, వేములవాడ రూరల్ మండలం

నాకు రెండు ఎకరాల 17 గుంటల భూమి ఉన్నది. ఖరీఫ్ సాగు కోసం పనులు చేసుకుంటున్న. రాష్ట్ర ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో రూ. 14,550 వేలు జమ చేసింది. అలాగే నాకు ఇటీవల రూ. ఒక లక్ష 50 వేల రుణమాఫీ అయింది. నాకు ఆర్థికంగా మద్దతుగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు.




**ఎరువులు.. విత్తనాలకు వాడుతాము..**

**- నాగండ్ల సుజాత, నిమ్మపల్లి, కోనరావుపేట మండలం.**

నాకు ఒక ఎకరం 22 గుంటల భూమి ఉంది. ప్రజా ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో రూ. 9300 జమ చేసింది. ఇప్పుడు పంటలకు అవసరమైన ఎరువులు, వితనాల కోసం వీటిని వాడుతాము. ఈ సీజన్ లో ఉపయోగపడేలా డబ్బులు వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు.

# సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గాంధీ, రాగం,

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 20, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ , కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన,శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర, సంతులిత, అభివృద్దే తన ధ్యేయం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హెచ్ఏఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ తో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, స్థానికవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, హాల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశురామ్, జనరల్ సెక్రటరీ సిద్దయ్య, శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి, లింగారెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్, శశాంక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# త్రిఫ్ట్ పథకం చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూన్ 20 ఆలేరు పట్టణంలోని వై ఎస్ ఎన్ గార్డెన్స్ లో చేనేత కళాకారుల లబ్ధిదారులకు చేనేత పొదుపు సంబంధించిన త్రిఫ్ట్ పథకం ఆర్ డి -2 చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేనేత కళాకారులకు నేతన్న పొదుపు త్రిఫ్ట్ పథకం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చేనేత జౌలిశాఖ మంత్రి,ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి పద్మశాలి చేనేత కళాకారుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జోలి శాఖ ఏ డి అధికారులు ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ,ఏ డి ఓ సాయి, సంతోష్,ఆలేరు పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి చిక్క శ్రావణ్,పాము అనిత, ఆలేరు పట్టణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్,అమృతం నరసింహులు,రచ్చ హనుమంతు,బేతి శ్రీనివాస్,కటకం సత్యనారాయణ, భానుమతి,గాడి పెల్లి యాదగిరి,ఏల వెంకటేష్,చిట్టి మిల్ల సిద్ధులు,ఆంజనేయులు, గొట్టిపాముల రాజు,బింగి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చేనేత జౌలిశాఖ మంత్రి, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పద్మశాలి చేనేత కళాకారుల తరఫున



## ఓమెన్ లో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సమావేశం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 20 శుక్రవారం రోజున ఓమెన్ లో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ( టీజీ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సి )అధ్యక్షులు జగడాల సత్తన్న ని టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాలాజీ శ్రీనివాస్ మస్కట్ కోఆర్డినేటర్ గోగు దేవరాజు, బురైమి కోఆర్డినేటర్ కొండం గారి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం వారు మాట్లాడుతూ ఒమన్‌లో పని చేస్తున్న గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రమైన చర్చ జరిగింది. వీసా సమస్యలు, వేతన అసమానతలు, ఆరోగ్య భద్రత, అక్రమ అరెస్టులు వంటి అంశాలపై ముఖ్యంగా చర్చించబడింది. కార్మికుల సంక్షేమానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాలాజీ శ్రీనివాస్ టీజీ డబ్ల్యూ డబ్ల్యూ ఆధ్వర్యంలో నియమించబడిన నూతన కోఆర్డినేటర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, సౌహార్దపూర్వక వాతావరణంలో సాగినట్లు తెలిపారు టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుందనీ, ప్రతి కార్మికుడికి న్యాయం కలిగే దిశగా ప్రయత్నాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శివశరణ్ రెడ్డిని కలిసిన సాయికుమార్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 20 ) తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జెక్కిడి శివశరణ్ రెడ్డి ని శుక్రవారం కొనిజర్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొలిపాక సాయికుమార్ ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు యూత్ కాంగ్రెస్ కు సంబంధించిన విషయాలను చర్చించారు.అనంతరం శివశరణ్ రెడ్డి ని సాయికుమార్ దుస్సాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు కీలకపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సర్పంచ్ జడ్పిటిసి అభ్యర్థులు తోపాటు మున్సిపాలిటీల్లో అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించి మెజార్టీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీకి గెలిపించాలని శివశరణ్ రెడ్డి సాయి కుమార్ కు సూచించానట్లు చెప్పారు.కలిసిన వారిలో వారితో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కేటీఆర్, జగదీశ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిలపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఒక నకిలీ వీడియోను సృష్టించి, ప్రచారం చేశారంటూ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మేడిపల్లి పోలీసులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో జరిగిన విచారణలో కేటీఆర్, జగదీశ్ రెడ్డిల తరఫున న్యాయవాది రమణారావు తమ వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు సరికాదని, అవి తప్పుగా నమోదు చేయబడ్డాయని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు పేర్కొన్న సెక్షన్లకు మద్దతుగా ఎలాంటి ఆధారాలు లేవని ఆయన వాదించారు.అనంతరం, ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న తీన్మార్

# ఆనందం,ఆరోగ్యం,యోగా తోనే సాధ్యం





### - ఆనందమయ జీవితానికి యోగా నే మార్గం
### అంతర్జాతీయ యోగ దినోత్సవము సందర్భముగా ప్రత్యేక కథనం.....

యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్యోద్దేశం. యోగా అనే పదం సంస్కృతంలోని యుజ అనే దాని నుంచి వచ్చింది. యుజ అంటే చేరడం లేదా ఏకంచేయడం అని అర్థం. శరీరం, మనసును ఏకచేయడమే యోగాలోని పరమార్థం.దాదాపు 5000 ఏళ్ల చరిత్ర కలిగిన యోగశాస్త్రం ప్రపంచానికి భారతీయులు అందించిన అద్భుతమైన కానుక.'శాంతి కోసం యోగా' అనే నినాదంతో ఈ ఏడాది యోగా దినోత్సవం నిర్వహించనున్నారు.యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్యోద్దేశం.యోగా అనే పదం సంస్కృతంలోని యుజ అనే దాని నుంచి వచ్చింది. యుజ అంటే చేరడం లేదా ఏకంచేయడం అని అర్థం.శరీరం, మనసును ఏకచేయడమే యోగాలోని పరమార్థం.దాదాపు 5000 ఏళ్ల చరిత్ర కలిగిన యోగశాస్త్రం ప్రపంచానికి భారతీయులు అందించిన అద్భుతమైన కానుక "ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం,ఒక ఆరోగ్యం కోసం యోగా" 2025 థీమ్ గా ఈ ఏడాది యోగా దినోత్సవం నిర్వహించనున్నారు.

### జూన్ 21నే ఎందుకంటే? ...

జూన్ 21నే యోగా డేను జరుపుకోవడానికి పేద్ద కారణమే ఉంది.జూన్ 21..ఉత్తరార్థగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు.ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో..అందుకే ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో దీని ప్రత్యేకత ప్రాధాన్యత ఉంది.ఈరోజునే అంతర్జాతీయ యోగ దినంగా జరుపుకోవాలని ఐక్య సమితి సాధారణ సభలో ప్రధాని నరేంద్ర మోదీ 2014 లో ప్రతిపాదించారు.

### అంతర్జాతీయ యోగ దినోత్సవము...

2014 సెప్టెంబరు 27 న ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ .. యోగాను వెలకట్టలేని అమూల్యమైన పురాతన భారతీయ సంప్రదాయంగా పేర్కొన్నారు..ఇది శరీరం, మనసును ఒక్కటిగా చేసి ఆలోచనలను, చర్యలను నియంత్రిస్తుంది...వ్యక్తిలో నిగ్రహాన్ని పెంచి మనిషి, ప్రకృతి మధ్య సామరస్యాన్ని పెంపొందిస్తుందన్నారు.ఆరోగ్యం,శ్రేయస్సుకు సంపూర్ణ విధానం యోగా... ఇది ఓ వ్యాయామం కాదు,కానీ వ్యక్తిలోని ఐక్యతాభావాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు.నరేంద్ర మోదీ ప్రతిపాదనపై ఐరాస ఆమోదం తెలపడంతో తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించారు.న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో నిర్వహించిన మొదటి యోగా దినోత్సవం వేడుకలకు 84 దేశాలకు చెందిన ప్రతినిధులు,దాదాపు 35,985 ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సైతం పాల్గొన్నారు.ఈ సందర్భంగా 35 నిమిషాల పాటు 21 యోగసనాలు వేశారు.దీంతో రెండు గిన్నిస్ రికార్డులు నమోదయ్యాయి.ఒకేసారి 35,985 మంది యోగసనాలు వేయడం ఒక రికార్డయితే,84 దేశాలు పాల్గోవడం మరో రికార్డు.అందుకే 2015 జూన్ 21న మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు.

### అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు....

2016 న రెండవ అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని చండీగఢ్ ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచుమించు 30,000 హాజరయ్యారు.2017న మూడవ అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.50వేలమంది మధ్య యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే, కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఢిల్లీలోని కనౌట్ ప్రాంతంలో యోగా వేడుకల్లో పాల్గొన్నారు.2018 న 4 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో పాల్గొన్నారు.ఈ ఏడాది శాంతి కోసం యోగా పేరుతో నాలుగో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా దాదాపు 5,000 యోగా కార్యక్రమాలు ఏర్పాటు చేశాయి. డెహ్రాడూన్‌లో కార్యక్రమంలో 55 వేల పాల్గొన్నారు.2019 న5 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జార?ండ్ రాజధాని రాంచీలో నిర్వహించారు.ప్రధాని నరేంద్రమోదీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, యోగా గురువులు,సహా దాదాపు 40,000 మంది హాజరయ్యారు.2020 ఆరవ అంతర్జాతీయ యోగ దినోత్సవం కొవిడ్-19 వైరస్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎవరి ఇళ్లలో వారు నిర్వహించుకోవాలని 'ఆయుష్' మంత్రిత్వశాఖ సూచించింది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా యోగా వేడుకల్లో ఈసారి బృందాలుగా పాల్గొనే అవకాశం లేనందున, సాంకేతిక వేదికల(డిజిటల్ ప్లాట్‌ఫామ్స్) ద్వారా ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.2022 సంవత్సరం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోని ప్రతి ఒక్కరూ శారీరక మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు ప్రతిరోజు యోగ, ధ్యానం చేయాలి..అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023 యొక్క థీమ్ "మానవత్వం." యోగా దినోత్సవ వేడుకలు యోగా యొక్క సంపూర్ణ స్వభావం గురించి అవగాహన కల్పించడం మరియు మెరుగైన శ్రేయస్సు కోసం వారి దైనందిన జీవితంలో చేర్చుకునేలా ప్రజలను ప్రోత్సహించడం.2025 యోగా దినోత్సవ "ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం" యొక్క థీమ్ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ 2025 యోగ దినోత్సవం ప్రకటించారు..




# గ్రామాలలో పరిపాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్

**- నేను తెచ్చిన నిధులతోనే కాంట్రాక్టు పనులు చేస్తున్న గెలిచిన ఎమ్మెల్యే**

**- సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం అభివృద్ధి పనులను నిలిపేస్తున్నాడు**

**- కన్నారావుపేట గ్రామంలో రాష్ట్రస్థాయి సంస్థ ఆర్టికల్చర్ సెంటర్ తీసుకొస్తే ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు**

**- రామప్ప రంగయ్య చెరువు ప్రాజెక్టుతో మండలాన్ని సత్యశ్యామలం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



నల్లబెల్లి జూన్ 20 తెలంగాణ పత్రికబిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించినారు...ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ సందర్భంగా మాట్లాడుతూ.....గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ సర్కార్ పై ప్రజలాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది....గ్రామాలలో పరిపాలనను గాలికి వదిలేసినా కాంగ్రెస్...కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించే సత్తా లేదు..కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి బయపడుతుంది...నేను తెచ్చిన నిధులతోనే కాంట్రాక్టు పనులు చేస్తున్నా గెలిచినా ఎమ్మెల్యే...గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం రెండు సంవత్సరాల గడుస్తున్న ప్రత్యేకంగా రెండు కోట్ల నిధులు కూడా తీసుకురాలేదు,సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం అభివృద్ధి పనులను నిలిపి వేస్తున్నాడు..రామప్ప రంగయ్య చెరువు ప్రాజెక్ట్ తో మండలాన్ని సస్యశ్యామలం చేసిన కన్నారావుపేట గ్రామంలో రాష్ట్రస్థాయి సంస్థ ఆర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ తీసుకువస్తే ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు,ముఖ్యమంత్రితో సఖ్యత లేదు మంత్రులతో సమన్వయం లేదు నియోజకవర్గ అభివృద్ధి పైన సోయి అసలు లేదు నేను శాసనసభ్యుడిగా నియోజకవర్గంలో ప్రధాన వాగుల పైన కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను చెక్ డ్యాములు,బీటీ రోడ్లను మంజూరు చేసాను..నల్లబెల్లి నా సొంత గ్రామం,మండలాన్ని అత్యధిక నీధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండలంలో అత్యధిక స్థానాలలో గెలుస్తుంది..ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి....పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలిసి పని చేయాలి,అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో 6 గ్యారంటీలు 420 హామీల పైన నిలదీయాలి..స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు..రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు రుణమాఫీ పూర్తిగా జరగలేదు..ప్రతి మహిళకు, వృద్ధులకు, రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగాలి.కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నల్లబెల్లి మండలం ముందు వరుసలో నిలిచింది..గెలిచిన ఎమ్మెల్యేకు నల్లబెల్లి మండల, గ్రామాల ,తండాల అభివృద్ధి పైన విజన్ లేదు నియోజకవర్గంలోని తండాలకు మంజూరైన బీటీ రోడ్లను, సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను,సెంట్రల్ లైటింగ్ పనులను రద్దు చేశారు...నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినా..అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది ,రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది..నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారు వారికి నా అభినందనలు, కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్, పెద్ది స్వప్న,మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ ఉడుగుల ప్రవీణ్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు , ఎంపీటీసీ లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

## షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణం కోసం...

**- అమ్మ ఫార్మసీ గ్రూప్ తరుపున రూ. 51,000 విరాళం**

**- మెడికల్ షాపుల యాజమాన్యంకు అండగా అసోసియేషన్**

తెలంగాణ పత్రిక షాద్ నగర్ జూన్ 20 షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి అమ్మ ఫార్మసీ గ్రూప్ ద్వారా మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ సమన్వయకర్త కోస్గి యశ్వంత్ గౌడ్ కు అమ్మ ఫార్మసీ వెలిజర్ల అమ్మ ఫార్మసీ కమ్మదనం, అమ్మ ఫార్మసీ సలార్పూర్, అమ్మ ఫార్మసీ కోడిచర్ల బ్రాంచ్ ల ద్వారా వారికి రూ .51000 (యభై ఒక్క వేల రూపాయలు) విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఫార్మసీ యాజమాన్యం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెడికల్ అసోసియేషన్ ద్వారా సూచనలు పాటించి వారి యొక్క సలహాల ద్వారా భవిష్యత్తులో ఎంతో మంచి సేవలు అందించి అదేవిధంగా పేద ప్రజలకు అందుబాటులో అమ్మ ఫార్మసీ ద్వారా అత్యంత తక్కువ ధరలకు



మందులు అందజేస్తామని అదేవిధంగా షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అసోసియేషన్ మెంబర్స్ నీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఫార్మసీ ఫౌండర్ మెంబెర్స్ తుప్పరి కుమార్ (ఫార్మసిస్ట్) మరియు తుప్పరి నరేష్ (అసిస్టెంట్ ఫార్మసిస్ట్), కావలి మల్లేష్ (రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్) తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై ముఖేష్ "సారోచ్చారు"

చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జూన్ 20.ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనగానే స్కూల్?కు వచ్చిన పిల్లలకు ఏవో నాలుగు విద్యా బుద్ధులు నేర్పి నెల జీతం తీసుకునే కొందరూ టీచర్ల మాదిరిగా కాదు ముఖేష్ సార్ అంటే.... పాఠశాలకు రాకుండా డుమ్మా కొడితే మాత్రం ఆ టీచర్ అసలే సహించరు. పిల్లల కోసం వారి ఇంటికే వెళతారు.వెళ్లడమే కాకుండా విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యతనుక్లుప్తంగా వివరించి నచ్చ జెప్పి తన బైక్ మీద పాఠశాలకు తీసుకొస్తుంటారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఆ టీచర్ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గా పని చేస్తున్నాడు. ఆ సార్ పేరు "కటుకూరి ముఖేష్".... విద్యార్థిని, విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశంతో గ్రామంలోని గూడెం పిల్లల ఇంటింటికి తిరిగి వీధి వీధి తిరుగుతూ, వారిని తన సొంత ద్విచక్ర వాహనంపై ప్రతి రోజు బడికి తీసుకు వస్తున్నాడు.ముఖేష్ ఎక్కడ పనిచేసినా



అంకితభావంతో పనిచేస్తారనే పేరు సంపాదించుకున్నాడు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పిల్లలకు చదువు గొప్పతనాన్ని వివరిస్తుంటాడు. బడీడు పిల్లలను స్కూల్లో చేర్పించడమే కాదు. విద్యార్థుల హాజరు శాతం అధికంగా పెంచేందుకు కృషి చేస్తున్నాడు. అతడు రాగానే పిల్లల తల్లి దండ్రులు సారోచ్చారు పిల్లలు మీరు సారుతో వెళ్లాల్సిందే అని పిల్లల తల్లి దండ్రులు కూడ సారు కే మద్దత్తు ఇస్తున్నారు.

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది.

2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు. అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వృర్థం కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది

## సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

**మొదటిపేజీ తరువాయి..** ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్బాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రో÷-డడెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్దాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మహిళా ప్రొఫెసర్ల సమస్యలను పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి..** పాలనలో మెడికల్ కాలేజీ మహిళా ప్రొఫెసర్ల మొర ఎవరూ ఆలకించడం లేదని వాపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు రాగానే మాండేటరీ ట్రాన్స్‌ఫర్లు అంటూ ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీల ప్రొఫెసర్లను చెట్టుకు ఒకరిని పుట్టకు ఒకరిని ట్రాన్స్‌ఫర్ చేశారని తెలిపారు. గత 4-11 సంవత్సరాలుగా మహబూబ్ నగర్, నిజామాబాద్, అదిలాబాద్, సిద్దిపేట, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జగిత్యాల, నల్గొండ మెడికల్ కాలేజీల్లో, ఒకే చోట పని చేస్తున్న ప్రొఫెసర్లను హెల్త్ సెక్రటరీ, ఆరోగ్య శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ భర్తలు మానసికంగా వేధిస్తున్నారని, ట్రాన్స్‌ఫర్లు లేని ఉద్యోగం ఏంటని అని అవహేళన చేస్తున్నారని వాపోయారు. మహిళా ప్రొఫెసర్లు ఉదయం పది గంటల నుండి రాత్రి 7:30 వరకు హెల్త్ సెక్రటరీ ఆఫీస్ ముందు నిలబడినా అపాయింట్ మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. మనం ప్రజా పాలనలో ఉన్నామా లేక తాలిబన్ల పాలనలో ఉన్నామా అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య శాఖ మంత్రికి విన్నవించినా ఫలితం లేదని తెలిపారు. మిగతా చాలా శాఖల్లో బదిలీలు అవసరం లేకపోవచ్చు, కానీ మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్లకు మాత్రం బదిలీలు అత్యవసరమన్నారు.

## నగరంలోని పారామౌంట్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్

**మొదటిపేజీ తరువాయి..** ముగిసినప్పటికీ అక్రమంగా జీవిస్తున్నట్లు గుర్తించారు. వారిని గుర్తించిన పోలీసులు త్వరలోనే డిపోర్ట్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సోదాల సందర్భంగా డాక్యుమెంట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 50కి పైగా బైకులు, 5 కార్లను పోలీసులు సీజ్ చేశారు. అంతేకాక, గుట్టుచప్పుడు కాకుండా నడిపిస్తున్న బెల్ట్ షాపులు, హుక్కా సెంటర్లను గుర్తించి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లు, గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. మద్యం అక్రమ నిల్వలు బయటపడటంతో, స్థానికంగా నడుస్తున్న చట్టవ్యతిరేక కార్యకలాపాలపై మరింత దృష్టి పెట్టనుని పోలీసులు అన్నారు. ఈ సందర్భంగా సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ, 'పారా మౌంట్ కాలనీలో కార్డన్ సెర్చ్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించాం. వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉండిపోయిన విదేశీయులను గుర్తించాం. వారి వివరాలు సేకరించి, త్వరలోనే డిపోర్ట్ చేయనున్నాం.

## చర్చలకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి..** అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016-2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జ్ లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

## పోలవరంతో భద్రాచలం మునక

**మొదటిపేజీ తరువాయి..** నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని పేర్కొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని మంత్రి వివేక్ తెలిపారు. మ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి కింద 79 వేల మంది లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ÷ళిదలకు రేషన్‌కార్డ్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. 600 గజాల స్థలంలో ప్రతి నిరుపేద ఇండ్లు కట్టుకునేందుకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య, వైద్యం, ఇండ్లు, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 600 గజాల కంటే ఎక్కువ ఇంటి నిర్మాణం ఉండేలా లబ్దిదారులు చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

**మొదటిపేజీ తరువాయి..** చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు ప్రక్రియ సులభం కానుంది. ఇదిలాఉంటే, ఇరాన్‌లో దాదాపు 4వేల మంది భారతీయులు ఉండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమాచారం.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

**మొదటిపేజీ తరువాయి..** అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్‌ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

## కేసీఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీష్

**మొదటిపేజీ తరువాయి..** మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటిలో నేటితో దరఖాస్తులకు నేడు చివరితేదీ

**బాసర,జూన్ 20** : బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు జూన్ 21 చివరి తేదీతో ముగియనుంది. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 18,775 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. జూలై 4న ప్రవేశ ఫలితాలు విడుదల చేయబడతాయి. జూలై

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...





యోగాతో సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంవెల్దుర్తిమండలం, జూన్, 20 (తెలంగాణ పత్రిక): యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి యోగ ఆసనాలుఓఔషధంగా ఉపయోగపడతాయని ఈవ్యాధులకు చెక్ పెట్టవచ్చని వెల్దుర్తి శ్రీకృష్ణ అష్టంగ యోగ సమితి సభ్యులుకోమ్మిరి శెట్టి రమేష్ చందర్ గుప్త,అయ్యప్ప గారిశ్రీనివాస్ సిందం గంగరాజు కోమ్మిరి శెట్టి సురేష్ గుప్తలు తెలిపారు. ఈ నెల 21న యోగ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వెంకటేశ్వరాలయల ప్రాంగణంలో ముందస్తుగా శుక్రవారం ఉదయం శ్రీ కృష్ణ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసిప్రత్యేక పూజలు నిర్వహించి యోగ ఆసనాలను ప్రారంభించారు.తాము గత కొన్ని నెలల క్రితం యోగా గురువు శ్రీ కోటి కలింగరాజు ఆధ్వర్యంలో యోగ శిక్షణ పొంది రోజువారీగా యోగ ఆసనాలు చేస్తున్నామని వారు తెలిపారు.యోగాసనాలు చేయడం వల్ల మానసిక ఉల్లాసం మనసుకు ప్రశాంతత0చ్చిన అదుపులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా యోగ సాధకులు సూర్య నమస్కార్, ముద్ర కపాలబాతి,అల్లోహం ఇన్లోలోహం లతోపాటు మరెన్నో ఆసనాలను యోగ దినాన్ని పురస్కరించుకొని సాధన చేశారు. ఈ యోగా దినోత్సవం లో డాక్టర్ వెంకటయ్య, తిరుపతిరెడ్డి, వీరేశంగుప్త, శ్రీనివాస్,ప్రభాకర్,సురేష్ , రమేష్ గుప్త, పాల్గొన్నారు.తత కలుగుతుంది

# విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 20. కోటగిరి మండల కేంద్రంలోని విద్యుత్ అంతరాయాలను తగ్గించడానికి, కోటగిరి సెక్షన్ పరిధిలోని 132/ 33 కే వి, కోటగిరి సబ్స్టేషన్లో నూతనంగా 33కెవి. ఇంటర్ లింకింగ్ లైన్ 33 కేవి కోటగిరి నుండి,కల్లూరు ఫీడర్ ద్వారా కొత్తపల్లి సబ్ స్టేషన్ వరకు కు అదనంగా 33 కే వి లైన్ ఏర్పాటు చేసి శుక్రవారం నాడు మొహమ్మద్ ముక్తార్ ,డివిజనల్ ఇంజనీర్ బోధన్ గారి చేతుల మీదుగా చార్జ్ చేయడం జరిగింది. పై అదనపు 33 కే వి లైన్ చార్జ్ చేయడం ద్వారా, రెండు ఫీడర్ ల ద్వారా, 33 కే వి కొత్తపల్లి ఫీడర్ లేదా 33 కే వి కల్లూరు ఫీడర్ ల ద్వారా , 33/11కే వి కొత్తపల్లి మరియు 33/11 కే వి కల్లూరు సబ్ స్టేషన్ ల పరిధిలోని, అన్ని గ్రామాల లోని,అన్ని కేటగిరీల వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా వెంటనే చేయడానికి చర్యలు తీసుకోబడినవి. ఈ కార్యక్రమంలో కె. నగేష్ కుమార్, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్, రుద్రూర్ శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్, ట్రాన్సకో, బుజ్జి బాబు, ఏఈ, కోటగిరిగంగాధర్, ఏఈ, ట్రాన్సకో ప్రేమదాస్, లైన్ ఇన్స్పెక్టర్, వైద్యనాత్, లైన్ మాన్, మరియు కోటగిరి సెక్షన్ విద్యుత్ సిబ్బంది, 132 కేవి సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణం కోసం...

**- అమ్మ ఫార్మసీ గ్రూప్ తరుపున రూ. 51,000 విరాళం**

**- మెడికల్ షాపుల యాజమాన్యంకు అండగా అసోసియేషన్**



తెలంగాణ పత్రిక షాద్ నగర్ జూన్ 20 షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి అమ్మ ఫార్మసీ గ్రూప్ ద్వారా మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ సమన్వయకర్త కోస్గి యశ్వంత్ గౌడ్ కు అమ్మ ఫార్మసీ వెలిజర్ల అమ్మ ఫార్మసీ కమ్మదనం, అమ్మ ఫార్మసీ సలార్పూర్, అమ్మ ఫార్మసీ కోడిచర్ల బ్రాంచ్ ల ద్వారా వారికి రూ .51000 (యబై ఒక్క వేల రూపాయలు) విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఫార్మసీ యాజమాన్యం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెడికల్ అసోసియేషన్ ద్వారా సూచనలు పాటించి వారి యొక్క సలహాల ద్వారా భవిష్యత్తులో ఎంతో మంచి సేవలు అందించి అదేవిధంగా పేద ప్రజలకు అందుబాటులో అమ్మ ఫార్మసీ ద్వారా అత్యంత తక్కువ ధరలకు మందులు అందజేస్తామని అదేవిధంగా షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అసోసియేషన్ మెంబర్స్ నీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఫార్మసీ ఫౌండర్ మెంబెర్స్ తుప్పరి కుమార్ (ఫార్మసిస్ట్) మరియు తుప్పరి నరేష్ (అసిస్టెంట్ ఫార్మసిస్ట్), కావలి మల్లేష్ (రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్) తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు మరియు ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం...





ఏటూరునాగారం(ములుగు)జూన్20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ తేది:20-6-2025. రోజున రాంనగర్, గోవిందరావుపేట మండలంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు మాట్లాడుతూ భారతదేశంలో వంటనూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నుల కాగా 33.20 మిలియన్ మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతున్నది. సంవత్సరానికి భారతదేశంలో పామ్ ఆయిల్ 259 లక్షల టన్నులు వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది.కావున 67% పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగుమతి సుంకం చెల్లించి తీసుకుంటున్నాము. మనదేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సాగు ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కావాలని వంటనూనెల దిగుమతి భారాన్ని తగ్గించడానికి భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుంది. జె. శ్రీకాంత్ ఉద్యాన అధికారి ములుగు డివిజన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలపై 90 శాతంరాయితీ అనగా ఎకరానికి రూ.11600/- మరియు 4 సంవత్సరాల వరకు అంతర పంటలు యాజమాన్యం కోసం రూ.16800/- డ్రిప్ పరికరాల కోసం రూ. 22,518 మొత్తంగా రూ.50918/- రాయితీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుంది. ఆయిల్ ఫామ్ పంట కాకుండా సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మల్చింగ్, పథకాలు అమల్లో ఉండగా మైక్రో ఇరిగేషన్ పథకంలో డ్రిప్, స్ప్రింక్లర్ కూడా రైతులకు అందించడం జరుగుతుంది.ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా సౌర విద్యుత్తు మోటార్లు, డ్రిప్ తో పాటు ఆయిల్ ఫామ్ మొక్కలు 100 శాతం రాయితీపై పట్టా కలిగిన పోడు భూములను కలిగిన గిరిజన రైతులకు ఐటిడిఏ, ఏటునాగారం ద్వారా మంజూరు కావడం జరుగుతుంది. కావున ఆసక్తిగల రైతులు దరఖాస్తులను సమీప పెసా కోఆర్డినేటర్స్, మండలంలోని ఆయిల్ ఫామ్ ప్రతినిధి లేదా సమీప ఉద్యాన అధికారులు సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్, కే ఎన్ బయో సైన్స్ మండల ప్రతినిధి సురేష్, నవీన్ నాయక్, ,రైతులు సోనియా నాయక్, భూక్య మోహన్, సీతారాం, సమ్మయ్య, సారక్క, రజిత, శారద, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి





**- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండలంలోని ముచ్చర్ల, లింగన్నపేట గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప అమృతకాలం సేవా సుపరిపాలన లో భాగంగా ఎటువంటి స్కాములు లేకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అమలు పరిచి పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ అందించారు కేంద్ర ప్రభుత్వ అందించిన పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసిన భాజపా అభ్యర్థులను గెలుపొందేందుకు నాయకులు సంసిద్ధం అవ్వాలని మండల అధ్యక్షులు కోడె రమేష్ పిలుపునిచ్చారు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ దేశ భద్రతకి తొలి ప్రాధాన్యతతో పాటు సులభతరమైన వ్యాపారాన్ని ప్రోత్సహించి భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఎన్నో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గం సుగమం చేసి ప్రపంచ స్థాయిలో భారత్ కు గుర్తింపు తెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ నాగరాజు గౌడ్ నాయకులు దుర్గేష్ యాదవ్ రాకేష్. శ్రీనివాస్ నర్స గౌడ్ కృష్ణ మహేష్ యాదవ్ శంకర్ రెడ్డి భూమలింగం మహేందర్ రెడ్డి దేవేందర్ యాదవ్ పుల్యా నాయక్ శ్రీనివాస్ చారి %ణ% నర్సింలు , రాజు, నవీన్ రాజు స్వామి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కుమ్మరి బోనాల జాతర



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 20 జూన్ ( తెలంగాణ పత్రిక శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల జాతర ది 26 6 2025 గురువారం హైదరాబాద్ కనకాల కట్ట మైసమ్మ గుడి లోయర్ ట్యాంక్ బండ హైదరాబాద్ వద్ద జరుగు బోనాల జాతరకు ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆమెడ రేణుక,,, మండల అధ్యక్షుడు పోరండ్ల రామనర్సయ్య ,మండల మహిళ అధ్యక్షురాలు రమ,, మండల నాయకులు ఆమెడ నాగభూషణం, సాంబయ్య, భాస్కరు, ఉమా తదితరులు పాల్గొన్నారు

# భూ భారతీ దరఖాస్తులు మరో మూడు రోజులు స్వీకరించాలి

**- వ్య.కా.సం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



నేరేడుచర్ల: బిజూన్ 20 తెలంగాణ పత్రికభూ భారతి సదస్సును గ్రామ గ్రామాన నిర్వహించడం హర్షణీయమని, దురదృష్టవశాత్తు అట్టి సదస్సులో పాల్గొనలేకపోయిన రైతాగానికి మరో మూడు రోజులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాడు విజ్ఞప్తి చేశారు భూ భారతి సదస్సులో పాల్గొలేకపోయిన నిరుపేద రైతుల, వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరిగిన భూభారతి సదస్సులు నిర్వహించినప్పటికీ ఆరోగ్య కారణాలవల్ల మరి ఇతర కారణాల వల్ల దరఖాస్తు చేసు కోలేకపోయిన వివిధ గ్రామాల్లోని రైతులకు మరొక మూడు రోజుల గడువు పెంచి అందరి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. సమయానికి గ్రామాల్లో లేకపోవడం, వల్ల మాత్రమే దరఖాస్తు చేసుకోలేకపోయారని కావాలని ఏ రైతు కూడా నిర్లక్ష్యం చేయడని అధికారులు గుర్తించాలని అందువల్ల గ్రామాల్లో మిగిలిపోయిన రైతాంగానికి మరొక అవకాశం కల్పించాలని కోరిన వెంటనే సంబంధిత పై అధికారులతో స్థానిక తహసిల్దార్ సంప్రదించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు మండల వ్యాప్తంగా ఇంకా కొన్ని వందల మంది రైతులు దరఖాస్తు చేసుకోక మదన పడుతున్నారని వారి ఈతి బాధలు గమనంలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్కు జిల్లా మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మంద సైదమ్మ బొల్లెద్దు శైలజ మహమ్మద్ ఖాసిం కే శంకర్ బొలిశెట్టి నాగయ్య బొలిశెట్టి రమేష్ దుద్దూరి సైదమ్మ రేఖ లలిత దండగల బుజ్జమ్మ కట్కూరు జానకి రాములు మాలోతు సైదా మాలోతులక్పతి పాల్గొన్నారు.


# సోమారం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక




నేరేడుచర్ల: జూన్ 20 తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా,నేరేడుచర్ల మండలం,సోమారం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిర్ణయం మేరకు జులై 7న వార్షికోత్సవం సందర్భముగా అన్ని గ్రామ మండలాల్లో నూతన కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రతి గ్రామంలో జెండా దిమ్మెను ఏర్పాటు చేసి జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ 31 సంవత్సరాల అయినందున అదే రోజున మన జాతి అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు కాబట్టి ఏబిసిడి వర్గీకరణ మాదిగ జాతికి అంకితం చేస్తూ రాజ్యాధికారం కలను సాధించుటకు అన్ని కులాలను ఏకం చేసి పోరాడాలని పిలుపునిస్తూ నేరేడుచర్ల మండల ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా పెద్దపంగ కరుణాకర్ మాదిగ,ఉపాధ్యక్షుడు నకరికంటి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పాల్వాయి వెంకన్న,అధికార ప్రతినిధి పెద్దపంగా వంశీ,కార్యదర్శి పాలవాయి ఆదిత్య,సహాయ కార్యదర్శిగా దోరెపల్లి వెంకన్న,ఎంఎస్ పి గ్రామ అధ్యక్షులు పాల్వాయి ఉదయ్ కుమార్,వంశి,ఆదిత్య,రాజేస్, వెంకన్న,సాగర్,చార్లీస్,నాగరాజు,ప్రవీణ్,సులేమాన్,సంజయ్ కుమార్,విజయ్,కరుణాకర్ ,చింటూ,విజయ్,జక్కర్,చిన్ని, దోరెపల్లి వెంకన్న,దయాకర్,పెద్దపంగా భార్గవ్,నందిపాటి రాజేష్,పాల్వాయి సంజయ్ కుమార్,సన్నీ పాల్గొనడం జరిగింది..

# తలసేమియా చిన్నారికి బి పాజిటివ్ రక్తం అందజేత

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**




కామారెడ్డి ,జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రుశ్విక (7) సంవత్సరాల చిన్నారి తల సేమియా వ్యాధితో బాధపడుతున్నడంతో ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం హైదరాబాద్ లో దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తాన్ని తల సేమియా సికిల్ సెల్ సొసైటీ ద్వారా సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 250 మంది చిన్నారులు భయంకరమైన తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలంటే వారికి జీవితాంతం 15 రోజులకు ఒక యూనిట్ రక్తాన్ని అందజేయాలని లేకపోతే వారి ప్రాణాలను కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు,అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాల ఏర్పాటు చేస్తూ వారి ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం చేయించిన పెద్దలు



కామారెడ్డి ,జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంచనూరు గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకి గ్రామ పెద్దలు అక్షరాభ్యాసం చేయించి దుస్తుల పంపిణి చేశారు ఈ కార్యక్రమం లొ పాల్గొన అంగన్వాడీ కేంద్ర టీచర్ నీవూరిసిదేశ్వరి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోసణిపాల్లినర్సింలు పందిరి రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు

# రామాలయంలో దొంగతనం ఆభరణాలు చోరీ

కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 20 కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామ శివారులో గల రామాలయంలో దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు రామాలయంలోకి చొరబడిన దొంగలు సీతమ్మ మెడలో ఉన్న 2మసాలా బంగారు పుస్తేలా తాడు ,2తులాల వెండి, హుండిని ధ్వంసం చేసి డబ్బులను దొంగలు అపహందించారు ఘటన స్థలాన్ని ఎస్సై నవీన్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేశారు

# మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల విద్యుత్ ఏ.ఈ జానకిరామ్ నాయక్ మాట్లాడుతూ శనివారం 21 తారీకు రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు 33/కె.వి మాడుగుల లైన్ మేంటెనెన్స్ కలదు కాబట్టి చారకొండ, శీరసనగండ్ల సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని ఏఈ జానకి రామ్ నాయక్ అన్నారు. అలాగే రైతులు వ్యాపారంలో సహకరించవలసిందిగా జాక్ రామ్ నాయక్ తెలిపారు.



# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు




కోదాడ : జూన్ 20 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) ప్రజల కోసం జీవితాలను అంకితం చేసిన ఘనత మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి కే దక్కుతుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ తిరుపతమ్మ మాట్లాడుతూ నీతి నిజాయితీగా అవినీతి లేకుండా 30 సంవత్సరాల నుండి కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలే వారి కుటుంబ సభ్యులుగా భావించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లదే అన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్ లు వీరబాబు, మల్లు వెంకటరెడ్డి, మనెమ్మ, శ్రీనివాస్, సూర్యమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కమిషనర్ గారు ఈ రోడ్డుని కాస్తా పట్టించుకోరా!





తెలంగాణ పత్రిక జూన్ 20 ఖమ్మం స్టాపర్/ వైరా ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలోని ఐదో వార్డు కమ్మవారి కళ్యాణ మండపం రోడ్ లో ఉన్న వాణి వివేకానంద విద్యాలయంకు వెళ్లే రోడ్డులో ఇరువైపులా రోడ్డు అడవిని తలపిస్తుంది. ఈ మార్గంలో రోజుకు వందలాది మంది విద్యార్థులు చదువు కోసం వెళ్లవలసి వస్తుంది. ఏ క్షణాల్లో ఏం జరుగుతుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వస్తున్న సమయంలో రోడ్డుపై విష సర్పాలు కనిపిస్తున్నాయని ,తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను కమిషనర్ గారు తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మా అనాధ వృద్ధాశ్రమంలో రూపాదేవి ప్రథమ వర్ధంతి వేడుకలు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 20 చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ప్రథమ వర్ధంతి వేడుకలను మా అనాధ వృద్ధాశ్రమంలో జరిగాయి మా అనాధ వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు మల్లుగారి నరసయ్య గౌడ్ ముందుగా రూపా దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం బిస్కెట్ తోపాటు ఆశ్రమ నిర్వహణ కోసం పదివేల రూపాయల నగదును వృద్ధ ఆశ్రమంకు అందించారు అనంతరం నరసయ్య గౌడ్ మాట్లాడుతూ సత్యం చిన్నప్పటి నుండి సమాజ సేవలో ఎంతో ముందు ఉంటాడని చిన్నతనం లోని సతీమణి కోల్పోవడం దురదృష్టకరమని తెలిపారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి మనోధర్యాన్ని ఆ దేవుడు కల్పించాలని కోరారు

# భూభారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహించాం

**- భూభారతి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు**
**- తహశీల్దార్ గొంది గోపాలక్రిష్ణ**




పినపాక,జూన్ 20(తెలంగాణ పత్రిక)భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టం అమలు చేయనున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి పినపాక మండలంలో జూన్3 - 19 వరకు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహించిన భూభారతి సదస్సులపై పినపాక రెవిన్యూ తహశీల్దార్ గొంది గోపాలక్రిష్ణ ను వివరణ కోరగా ఆయన ఈ విధంగా స్పందించారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో జూన్ 3 - 19 వరకు భూభారతి సదస్సులు నిర్వహించామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకున్నట్లు తెలిపారు. వారసత్వ భూములు, మ్యుటేషన్, ఆర్ వోఆర్ లో మార్పులు - చేర్పులు, నిషేధితభూములు, సాదాబైనామాలు మరియు తదితరాలకు సంబంధించి మండల వ్యాప్తంగా 4,377 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను డిజిటల్ రూపంలో నమోదుచేసిన అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమస్యల పరిష్కారం చేస్తామన్నారు.

# వీణవంక జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం...

**- కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి..**

వీణవంక ప్రతినిధి, జూన్ 20( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక యందు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 2025 ౨26 గాను ఎంపీసీ,బైపీసీ, సిఇసి. గ్రూపులలో ప్రవేశాలు ప్రారంభమైనవని, ప్రిన్సిపాల్ కే. రాజి రెడ్డి తెలిపారు. విద్యార్థులకు ఉచిత విద్య ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత ప్రవేశం కలవని,ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులను ఇంటింటికి వెళ్లి కలిసి కళాశాలలో చేరే విధంగా ప్రచారం చేస్తున్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ గ్రూపు పాసైన విద్యార్థిని విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉచితంగా పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఈరోజు ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఎన్. రామ్మోహన్,అధ్యాపకులు సిహెచ్ భాస్కర్, బి. రవీందర్ ఓ.కత్తెర శాల, పీ.కల్పన,ఎం.శైలజ, కే.శోభన్ బాబు, ఏ.జైపాల్ రెడ్డి, పి సుమలత, కే.కరుణ స్వప్న, బోధనేతర సిబ్బంది ఎండి జమీల్ విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ అనుదీప్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మురళి, పీఆర్ఓ శ్రీనివాస్

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 20) ఖమ్మం: తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి, పీఆర్ఓ దాసరి శ్రీనివాస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను కలిసి శు ఖాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనుదీప్ ను కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. విధి నిర్వహణలో సవాళ్ళను ఎదురించి, మంచి పాలనను ప్రజలకు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ముందుండాలని కోరారు.




# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి జూన్ 20 తెలంగాణ పత్రిక నల్లబెల్లి మండలం నందిగామ, రేలకుంట,మూడుచుక్కలపల్లె, ముచింపుల,గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్ధిదారులు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల తాసిల్దార్ ముప్పు కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల రెడ్డి ,మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రఘుపతిరావు. సిద్దూరి తిరుపతిరావు, నందిగామ గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్, రేలకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు వెంగలదాస్ రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు వైనాల పవన్, భూక్య భాస్కర్, గాజుపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధా

తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూన్ 20 తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఎస్సీ కాలనీ సమీపంలో మిషన్ భగీరథ వాటర్ పైప్లైన్ పగలడం వలన. వృధాగా పోతున్నాయి.అలాగే నీరు నిల్వ ఉండడం వల్ల అది బురదమడుగులుగా మారాయి. ఆ బురదలో పశువులు మరియు పందులు తిరగడం వలన కలుషితమైన ఆ నీరు. ఎస్సీ కాలనీ ప్రజలు వాడటం వలన కాలనీ వాసులకు అనేక రకమైన స్కిన్ ఎలర్జీ ఇన్ఫెక్షన్స్ మరియు వివిధ వ్యాధులు రావడం జరుగుతుంది. గతంలో సిబ్బందికి సమాచారం ఇచ్చినా పట్టించుకోని వైనం ఆ శాఖ సిబ్బంది దీనిపై స్పందించి తగు మరమ్మత్తులు చేయాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.



# దేశవ్యాప్త జులై 9 ఆశ కార్యకర్తలు సమ్మె




**- డా.ప్రవళికకు వినతిపత్రం ఇచ్చిన ఆశ కార్యకర్తలు**

తెలంగాణ పత్రిక జూన్ 20 పెబ్బేరు పట్టణ కేంద్రం: కార్పొరేటర్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తున్నాడని ఆశలు తెలిపారు. ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఆశా కార్యకర్తలు పెబ్బేరు పెబ్బేరు పీహెచ్'సి డా.ప్రవళికకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి 8 పని దినాలను 12 గంటల పని దినాలకు పెంచేందుకు మోదీ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. అనంతరం సమ్మె నోటీసును సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, ఆశ కార్యకర్తలు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నమ్మ, నస్రిన్, సరళ, సుల్తానా, గోవిందమ్మ, ఇందిరా, పాల్గొన్నారు పాల్గొన్నారు

# నేడు కామారెడ్డికి షబ్బీర్ అలీ రాక



కామారెడ్డి, జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం కామారెడ్డికి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు శనివారం పంచముఖి హనుమాన్ ఆలయ వెంకటేశ్వర ఆలయ కమిటీల పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# జులై 9 సమ్మె జయప్రదం కోసం విస్తృతంగా సమ్మె నోటీసులు ఇవ్వండి




పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 20 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి సిఐటియు కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాల జేఏసీ సమీక్షా సమావేశంనిర్వహించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం సమ్మె నోటీసులు ఇవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినంక కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విరుద్ధమైనవి.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది, సమ్మె హక్కుకు సైతం పరిమితులేర్పడతాయి. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని కార్మిక సంఘాలు భావించాయి.ఈతరుణంలో జూలై 9న జరిగే సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోను అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి.2025 జూలై 9న జరిగే సమ్మెలో జిల్లాలోనీ ప్రభుత్వ ఉద్యోగులు సింగరేణి ఎన్టీపీసీ బసంత్ నగర్ తదితర పరిశ్రమంలో పనిచేసే కార్మికులందరూ సంఘటిత సంఘటితరంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యాలరావు, టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రాజేందర్, జిల్లా అధ్యక్షులు తోకల రమేష్,ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షులు ఈదునూరి నరేష్, జిల్లా అధ్యక్షులు లక్మన్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్,నాయకులు శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం..





**- వెంగళరావు సాగర్ పునరుద్ధరణకు 33 కోట్లు..**

**- వెంగళరావు సాగర్ ప్రాజెక్టు గిరిజనులకు జీవనాధారం..**

**- అశ్వరావుపేట నియోజకవర్గం పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వరావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మరియు ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మరియు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో 130 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నునావత్ పార్వతి %ఒ/శీ% నాగేశ్వరరావు ఇందిరమ్మ,ఇంటి పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్ల లక్ష్మి %ఒ/శీ% మోహన్ రావు ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ నిర్వహించారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పుష్పలత ఇందిరమ్మ ఇంటి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ పర్యటనలో భాగంగా మొత్తం ఐదు హై లెవెల్ బ్రిడ్జి పనులు చంద్రుగొండ మండలం సీతాయి గూడెం 2/కి. మీ వద్ద 3.20 కోట్లు, అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం గ్రామం 1/0 కి. మీ వద్ద 3.25 కోట్లు, ములకలపల్లి మండలం చింతలపాడు 3/4 కి. మి వద్ద 2.10 కోట్లు మరియు ములకలపల్లి మండలం పాతూరు గ్రామం 0/400 కి. మి వద్ద 1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసేందుకు గాను మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఈ గిరిజన ప్రాంతానికి 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. తిప్పనపల్లి గ్రామంలో 130 ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో 75 పైగా ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని, మిగిలిన ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని లబ్ధిదారులను మంత్రి కోరారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసిందన్నారు. రైతు భరోసా పథకం కింద ఇటీవల తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మంత్రి చెప్పారు. పేదల సంక్షేమానికై ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ ఇందిరమ్మ ప్రభుత్వంవేస్తుందని అన్నారు.చంద్రుగొండ మండలంలోని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణకు 33 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మత్తులు, సర్కులర్ బీచ్ నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2019 వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న ఈ ప్రాజెక్టు సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు జీవనాధారం అని అన్నారు. గత ప్రభుత్వానికి ఈ గిరిజన ప్రాంతం ఇందులోని పంట పొలాలు కనిపించలేదని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు వైపే చూసింది కానీ, కనీసం ఆలోచన లేకుండా వెంగళరావు ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృషితో ఈ ప్రాజెక్టుకు జీవం పోసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రాజెక్టులకు గౌరవం ఇవ్వని వారి పాలనతో పోలిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రి చెప్పారు.ఈ పర్యటనలో హౌసింగ్ పిడి శంకర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**-ఐఐటి లో ర్యాంకు సాధించిన హెూంగార్డు కుమార్తెను శాలువాతో సన్మానించి అభినందించిన .**

**- బాధిత కుటుంబ సభ్యులకు రూ 8 లక్షల భద్రతా చెక్కు అందజేత.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- :-పోలీసుల పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శుక్రవారం రోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డు కనక పునరామ్ కుమార్తె కె వైష్ణవి ఐఐటి నందు దేశంలోనే 1581 ర్యాంకును సాధించి ఐఐటి ముంబై నందు జియో ఫిజిక్స్ కోర్సులో సీటును సంపాదించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని వారి కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ స్వయంగా పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి, శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించే అభినందనలు తెలియజేశారు. ఇలాగే జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మార్చి నెలలో అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆర్ దిగంబర్శుక్రవారం రోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు మార్చి నెలలో అనారోగ్యంతో మరణించిన ఆర్ దిగంబర్ కుటుంబ సభ్యులకు భద్రత ద్వారా వచ్చిన ఎనిమిది లక్షల రూపాయల విలువ చేసే చెక్కును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అందజేశారు. ఈ సందర్భంగా రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ దిగంబర కుటుంబ సభ్యులైన భార్య రాథోడ్ శోభ భాయి, కుమారుడు, అరుణ్ కుమార్ లతో మాట్లాడుతూ ఇలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ది త్వరగా వచ్చే విధంగా తగు చర్యలను చేయాలని పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు ఆదేశించారు. కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చే విధంగా సిఫార్సులను వెంటనే పంపాలని ఆదేశించారు. పెన్షన్ ప్రారంభం అయ్యేలా చూసుకోవాలన్నారు. వచ్చిన డబ్బును జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, బి సూపరిండెంట్ సులోచన, అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిసి కొండ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వ్యాపార సంస్థలుగా ప్రవేటు విద్యాసంస్థలు....

**- ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారుల పర్యవేక్షణ లోపం.**

**- ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ**

**- డివైఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శివరాజ్**

హుస్నాబాద్ జూన్ 20 (తెలంగాణ పత్రిక)ప్రైవేటు విద్యాసంస్థలు, స్కూల్స్ ల ఆగడాలను అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివరాజ్ డిమాండ్ చేశారు. హుస్నాబాద్ లో డివైఎఫ్ఐ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర, జిల్లావ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల ఆగడాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఆయా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా విద్య సంస్థల ను నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, వారితో కుమ్మక్కై ప్రైవేట్ విద్యా సంస్థల పైన తనిఖీలు, దాడులు చేయడం లేదని ఆరోపించారు. ప్రైవేట్ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు టై, బెల్టులు, డ్రెస్సులు విచ్చలవిడిగా అమ్ముతూ వివిధ రకాల ఫీజుల పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్, మాంటోసోర్రీ ( కృష్ణవేణి), ఆల్ ఫోర్స్ స్కూల్సను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ ను పాటించకుండా ఆ స్కూల్లో వారి సొంత సిరీస్ పాఠ్యపుస్తకాలను ముద్రించి అవి ఎక్కడ కూడా దొరకకుండా చేసి వారి దగ్గర దొరుకుతాయని వారే స్కూల్లో అమ్ముతున్నామంటూ పాఠ్యపుస్తకాల పేరుతో వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తు తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నరన్నారు. విద్యను వ్యాపారంగా మార్చేశరనీ, ఆ స్కూళ్లలో సరైన గ్రౌండ్, సరైన మూత్రశాలు, మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యాలు విద్యను వ్యాపారంగానే చూస్తున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బుక్ స్టాల్ షాప్ ల తోటి కుమ్మక్కై పర్సంటేజ్ లు మాట్లాడుకుని ఆయా స్కూల్స్ పాఠ్యపుస్తకలను బుక్ స్టాల్స్ లో అమ్ముతున్నారన్నారు. వీటిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల స్కూల్స్, బుక్ స్టాల్స్ ల ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు బానోతు రాజు నాయక్, జి రవీందర్, చరణ్, అనిల్ కుమార్, రాజ్ కుమార్, సంతోష్ తదితరులు ఉన్నారు.



# చెన్నమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం.....




**- మాజీ జెడ్పీటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్..**
**- మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి...**

ఆమనగల్లు జూన్20 తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కపూర్ గ్రామ పంచాయతి ఏడవేల్లి గ్రామనికి చెందిన గుదేటి చెనమ్మ గత వారం రోజుల కిందట పరమపదించిన విషయం చుక్కపూర్ టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కొన్ని వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ , ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి లు ఆర్థిక సహాయం అందించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 వేల రూపాయలు , నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ద్వారా 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడవేలి రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుందేటి కృష్ణయ్య, టిఆర్ఎస్ నాయకులు రవి, విష్ణు, బాల మలయ్య, వెంకట్, చంద్రయ్య, శ్రీశైలం, మలేష్, రాజు, సుమన్, కృష్ణ, అశోక్, రమేష్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు గంజాయి పట్ల అవగాహన కార్యక్రమం




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 20 రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ రోజు విద్యార్థులకు మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించినది మత్తు పదార్థాలు గానీ గంజాయి గాని సేవించడం వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై మత్తు పదార్థాలు సేవిస్తూ చెడు అలవాట్లకు బానిసై నేరాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు సక్రమ పద్ధతిలో ఉంటూ మంచిగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రుల కల నెరవేర్చాలని సొంత ఊరికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ రాజకుమార్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు. పాల్గొన్నారు.




# తగ్గిన నకిలీ విత్తన దందా. పెరిగిపోతున్న నకిలీ ఎరువుల ముఠా.



తల్లాడ, (తెలంగాణ పత్రిక )జూన్20జోరందుకున్న నకిలీ ఎరువుల ముఠా. మార్కెట్లో నకిలీ విత్తన దందా అంతంతమాత్రాన ఉన్న నేపథ్యంలో నకిలీ ఎరువుల ముఠా జోరు అందుకుంది. ఒకవైపు నకిలీ విత్తనముఠాలు రెచ్చిపోతున్న నేపథ్యంలో అధికారులు నకిలీ విత్తనాలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో మరికొందరు నకిలీ ఎరువులు మార్కెట్లో అమ్మడం జరుగుతుంది ప్రభుత్వం సీజ్ చేసిన కొన్ని రకాల మందులను కేటుగాళ్లు రైతులకు విక్రయిస్తున్నారు మరికొందరు కాళీ బాటిల్స్ లో కెమికల్స్ కలిపి మందులు తయారు చేస్తున్నారు ఇది తెలవని రైతన్నలు తమ పంటపై వాటిని వాడి నష్టపోతున్నారు .కొందరు రైతుల ఇంటికి వెళ్లి అన్నదాత .భూసార్ అనే కొత్త ప్యాకింగ్ చేసి నకిలీ ఎరువులను రైతులకు అంట కడుతున్నారు. గ్రామాల్లో తిరుగుతూ బుకింగ్ పేరిట కట్టలకు డబ్బులు తీసుకుని వెళ్తున్నారు మరికొందరు నల్లమట్టి సంచుల్లో పోసి అనేక రకాల పౌడర్స్ కలిపి యాంటీ బ్యాక్టీరియా పేరిట రైతులను బురిడీ కొట్టిస్తున్నారు . ఇదిలా ఉండగా ఇతర ప్రాంతాలైన గుంటూరు. విజయవాడ. హైదరాబాద్ నుంచి నకిలీ మందులు తెప్పించి ప్రజలకు విక్రయిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించగలరు.

# అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం...

**- ఆరు గ్యారంటీ ల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది**
**- రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్**

గజ్వేల్ , జూన్ 20,(తెలంగాణ పత్రిక):అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆయన ఇండ్ల పట్టాలను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ పథకం అయిన పేదింటి బిడ్డకు అందాలంటే అది కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏ ఒక్కరికైనా డబుల్



బెడ్‌రూం ఇల్లు కట్టించిందా అని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రాంతానికి ఎమ్మెల్యే గా ఉండి కేసీఆర్ ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిన పాపానికి పోలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నిజం చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం భుజాన వేస్కుందన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టెందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను నిజం చేసిందే కాంగ్రెస్, ఇచ్చిన తెలంగాణ ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపేది కూడా కాంగ్రెస్సే అని అన్నారు. ఆరు గ్యారంటీ ల అమలుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా తాను అందరికి అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ పనులతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కూడ తనకు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ తో పాటు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పేరుతో గిరిజనేతరుల అక్రమలు ఆపాలి...

**- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూన్ 20భూ భారతి గ్రామసభల్లో రెవిన్యూ అధికారులు గిరిజనేతరుల దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించాలని,భూభారతి చట్టం తో షెడ్యూల్ చట్టాలను అధికారులు కాలరాయవద్దని,గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అన్నారు.శుక్రవారం మీడియా ముఖంగా ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ.ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూములపై గిరిజనేతలకు హక్కు కల్పించవద్దని,ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టాలను రెవెన్యూ అధికారులు కాపాడాలని సూచించారు.అలాగే షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అవుతున్నాయని,అలాంటి భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని, గిరిజనేతరుల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ చట్ట పరిధిలోని ముందుకు పోవాలని సూచించారు,గత ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలో సాదాభాయి నామ పేరుతో పార్లమెంట్ చట్టం మరియు 1/70 చట్టం ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియాలో 40 సంవత్సరాలుగా గిరిజనేతలకు కానీ పట్టాలు గత ప్రభుత్వం హయాంలో అయ్యాయని గుర్తు చేశారు. వెంకటాపురం మండల వ్యాప్తంగా గిరిజనేతరుల నకిలీ సెటిల్మెంట్ పట్టాలను నియంత్రించాలని,షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలను ముందుగా గుర్తించి రద్దు చేయాలనీ కోరినారు.1/59, 1/70, చట్టాలు అమల్లోకి వచ్చాక వలస గిరిజనేతరులు వేలాది ఎకరాల భూములు కబ్జా చేసారని అన్నారు. అందుకే షెడ్యూల్ ఏరియాలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని సూచించారు.రాజ్యాంగ బద్ధత కలిగిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. ఆబాది, గ్రామ కంఠ భూములకు షెడ్యూల్ ఏరియాలో నూతన చట్టం ద్వారా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయరాదని రెవిన్యూ అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ



భూములు వలస గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని,ఆ భూముల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు చట్టపరిధిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు.భూభారతి చట్టం తో షెడ్యూల్ చట్టాలను రెవిన్యూ అధికారులు కలరాయవద్దని తెలిపారు.

# మొగిలిపాక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

తెలంగాణ పత్రిక ఉలిగొండ మండలం జూన్ 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి లబ్ధిదారులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడం పేద ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు, ఇళ్ళు మంజూరు అయిన ప్రతి ఒక్కరు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని విడతల వారిగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు ,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మొగిలి పాక గ్రామంలో మొదటి విడతగా 18 ఇళ్ల మంజూరు అయ్యాయని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేక పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి మొగిలిపాక గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ఇందిరమ్మాయిండ్ల కమిటీ, సభ్యులు,యాస అంజిరెడ్డి యాస నిశ్చకారెడ్డి మొగిలిపాక పాపాయ వెలుసోజీ నరేంద్రచారి మర్ల మల్లయ్య, జాడిగే వెంకన్న,ముద్దసాని జైపాల్ రెడ్డి జయసింహారెడ్డి ఏడుకొండలు సుందర్ రెడ్డి సోమిరెడ్డి మొగిలిపాక నరసింహ ఏడుకొండలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జడిగే సుజాత కృష్ణ ముత్యాలు మమత బుచ్చయ్య మంగమ్మ తదితరులు పాల్గొన్నారు,



# డ్రగ్స్ ను నిర్మూలిద్దాం యువతరాన్ని కాపాడుకుందాం

**- డ్రగ్స్ పై పోరుయాత్రలోహుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి**

హుస్నాబాద్ జూన్ 20 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ మండలంలోని డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కార్యక్రమం మూడవ రోజున మీర్జాపూర్ ,వంగరామయ్యపల్లి, బల నాయక్ తండ మరియు మాలపల్లి, తోటపల్లి గాంధీనగర్ గ్రామాలలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలోజేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర కార్యక్రమం గత నెల ఏప్రిల్ 21న మొదలైన ఈ యాత్ర నేటికీ 59వ రోజు న ఈ గ్రామాల్లో ఈ డ్రగ్స్ నిర్మూలన కోసం సాగిన యాత్రలో డ్రగ్స్,బెట్టింగ్ యాప్స్, లోన్స్ యాప్స్ మరియు తదితర అంశాలను తెలియపరుస్తూ వాటి వల్ల జరుగుతున్న అనర్థాలు,డ్రగ్స్ వల్ల సమాజం లో నున్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మాట్లాడుతూ నేటి యువత ఈ గంజాయి, కొకైన్ ,హెరాయిన్ తదితర సింథటిక్ డ్రగ్స్ కు బానిసలై అతి చిన్న వయసులో అనగా 12 నుండి 25 సంవత్సరాల విద్యార్థిని, విద్యార్థులు యువకులు తనువు చాలిస్తున్నారని మహిళా తల్లులకు తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా యువత బెట్టింగ్స్ ,లోన్ యాప్స్ లలో చిక్కుకొని తలకు మించిన ఆర్థిక భారాన్ని భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు ఇలా ఒక తరం నాశనం కాబోతుందని ఉద్దేశంతోనే నేటి యువతను కాపాడుకోవాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని గుర్తు చేస్తూ, పలు అంశాల పట్ల వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, మండల ఏపీఎం అంబాల బిక్షపతి,లోడీ ప్రతి నిధులు ఉప్పుల కుమారస్వామి, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకురాలు కోడూరి శ్రీదేవి, గాండ్ల పద్మ, అక్కన్నపేట డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేముల జగదీష్, జేఏసీ నాయకులు తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్,పెట్టం కుమారస్వామి, చుంచు ఐలయ్య, వెన్నరాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గాజుల చంద్రయ్య, వెంకట్రామిరెడ్డి, తరాల మహేందర్ ,బండి రమణారెడ్డి, పొన్నబోయిన శ్రీనివాస్, బల నాయక్ తండ మాజీ సర్పంచ్ ఇస్లావత్



రజిత, స్కూల్ హెడ్ మాస్టర్స్ ఏ వేణు కుమార్, అబీద ,శివప్రసాద్, మీర్జాపూర్ పిహెచ్సి డాక్టర్ మోహిమోన్, పంచాయతీ కార్యదర్శి జతనం కల్పన, సీసీలు రవీందర్ ,అశోక్, వివో ఏలు వీవో అధ్యక్షురాలు మరియు మహిళలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కాపాడాలి చెరువు కాలువ పూడికే తీయించాలి

**- సిపిఎం నాయకులు అమ్ముల బాలనర్సయ్య**

కొండపాక, జూన్ 20,(తెలంగాణ పత్రిక ):కబ్జాల గురైన భూములను ప్రభుత్వము స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వెలికట్ట గ్రామంలో జరిగిన భూభారతి సదస్సులో ఉప తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ చెరువు కట్ట కింది గొలుసు కట్టు కాల్వల లో పేరుకుపోయిన పూడిక మట్టిని తీయించాలని కాల్వలను కూడా వదల కుండ కబ్జాలకు గురి చేస్తున్నారనన్నారు. గ్రామంలో ఉన్నటువంటి గ్రామకంఠం జాగలల్లో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారే కబ్జాల గురి చేస్తున్నారని, వాటిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని లేక ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలం ముందుకు వస్తున్న సందర్భంగా గ్రామ ఊరి చెరువు మత్తడిని నూతనంగా నిర్మించాలని కోరారు. చెరువులోకి వచ్చిన వర్షపు నీరు వృధాగా వెళ్ళిపోతుందని దాంతో చెరువుకు గండి పడే ప్రమాదం ఉందన్నారు. ఇప్పుడున్నటువంటి చెరువు మత్తడిని మార్చి చివరి భాగాన కట్టాలన్నారు. వీటితో పాటు మండలంలోని చెరువులు, కుంటలు నింపడానికి కాలువలు నిర్మించాలని కోరారు. మండలంలోని ఊరి చెరువు కట్టల కింద బండ్లబాట ఉండేదని ఆ బండ్ల బాటల కింద ఉన్నటువంటి రైతులు కబ్జాల గురిచేసి రాకపోకలకు ఇబ్బంది కల్పిస్తున్నారన్నారు. వ్యవసాయ బావుల వద్దకు బాటలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వము అధికారులు స్పందించి ఈ చెరువు కాలువలను కట్టకింది స్థలాలను తీసి ప్రజల ఉపయోగాలకు వినియోగించాలని కోరారు. ప్రజలందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు, లేని పక్షంలో మండల వ్యాప్తంగా ఉద్యమాలు చేయవలసి



వస్తుందని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమురవెల్లి కనకయ్య, రోడ్డ బెల్లమయ్య, అమ్ముల నర్సింలు, అమ్ముల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు..!

**- పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి**

హుస్నాబాద్, జూన్ 20 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏ టి సి మంజూరు అయిందని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో తోటపల్లిలోఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు.హుస్నాబాద్ కు ఏ టి సి సెంటర్ తీసుకొచ్చేందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్మిక ఉపాధి శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ %-% టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో భాగస్వామ్యంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 46 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల స్థాపనకు పరిపాలనా అనుమతి మరియు ఉత్తర్వులు జారీ చేశారు.మొత్తం 65 ఏ టి సి కి ఇప్పటికే పరిపాలనా అనుమతి వచ్చాయని,రాష్ట్రంలోని ఇప్పటికే ఉన్న ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల స్థాపనకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో అనుమతి లభించిందని ఇపుడు 46 ఏటీసీకికి ఉత్తర్వులు వచ్చాయని, మంత్రి తెలిపారు.




# నిరుపేదల సొంతింటి కల సాకారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూన్ 20 ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏజాజ్ అన్నారు.శుక్రవారం ఆలేరు బీరప్ప గడ్డ లబ్ధిదారులు మహమ్మద్ షరీఫా బాబుమియా ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల నరేందర్ బీదని భాస్కర్ దుడల రాజశేఖర్ జెట్టసిద్దులు మెరుగు శ్రీధర్ సుదగాని సాగర్ ఆజం పాషా నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణకు అభినందన సభ





తెలంగాణ పత్రిక :జూన్ 20 ఖమ్మం స్టాపర్/ వైరాఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నూతి సత్యనారాయణకు గౌడ సంఘం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు ఈ సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైరా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు అనంతరం ఎస్ వి ఎస్ గార్డెన్ లో జరిగిన అభినందన సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ ను నియమించటం అభినందనీయమని అన్నారు భట్టి విక్రమార్క పాదయాత్రలో నూతి సత్యనారాయణ ప్రముఖ పాత్ర వహించి పాదయాత్రను విజయవంతం చేశారని సత్యనారాయణ ను అభినందించారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, మున్సిపల్ కార్పొరేషన్ డెవల్మెంట్ చైర్మన్ నరసింహ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మొహమ్మద్ జావేద్, మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు....

# ఎస్ బిఐ ఆరోగ్య భీమను సద్వినియోగం చేసుకోవాలి



**- ఎస్బిఐ సిద్దిపేట జిల్లా రిజనల్ మేనేజర్ మారుతి.**

దుబ్బాక, జూన్20(తెలంగాణ పత్రిక):ఎస్బిఐ ఆరోగ్యం భీమా స్కింను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ సిద్ధిపేట జిల్లా రిజనల్ మేనేజర్ మారుతీ అన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్ వార్డుకు చెందిన మద్దెల రంజిత్ కుమార్ రెడ్డి ఎస్బిఐ ఆరోగ్య స్కీమ్ ని సంవత్సరానికి రూపాయలు 12 వేలతో స్కీమ్ చేసుకున్నాడని.ఇటీవలే తన కూతురు అనారోగ్యానికి గురి కావడంతో స్కీం కింద రూపాయలు ఐదు లక్షలు మంజూరయ్యాయి. రూ. 5 లక్షల చెక్కును శుక్రవారం రీజనల్ మేనేజర్ మారుతి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రీజనల్ మేనేజర్ మారుతి మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు ఎస్బి ఆరోగ్య భీమా అనేది కుటుంబం వైద్య ఖర్చులకు క్లిష్ట సమయంలో అండగా నిలుస్తుందన్నారు.ఈ స్కీమ్ ను ఖాతాదారులు తప్పకుండా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ సందీప్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ కేశన్న, బ్యాంకు సిబ్బంది, చీఫ్ మేనేజర్, భీమా ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి.

**- పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్**

హుస్నాబాద్ జూన్ 20 (తెలంగాణ పత్రిక)బీసీ రిజర్వేషన్లు 42% పెంచిన తర్వాతే స్థానిక సంస్థల 'ఎన్నికలు నిర్వహించాలనిబీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. శుక్ర వారం కోహెడ మండల కేంద్రంలో బీసీల సమస్యల మీద బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్ల రేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక పంచాయతీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయనప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్రము అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టసభలలో స్థానిక పంచాయతీ ఎన్నికలలో, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం 50% రిజర్వేషన్లు వచ్చే విధంగా మోడీ ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశాలలో చట్టం చేయాలని, ఎస్సీ ఎస్టీ వలే బీసీలకు సబ్ ప్లాన్ చట్టం తేవాలని, కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం పక్షాన కోరడం జరుగుతుందని ,అదేవిధంగా జనగణలో కుల గణన చేసి బీసీల వాటా తేల్చాలని, దేశవ్యాప్త జన కుల గణన కొరకు పదివేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని, తూతూ మంత్రంగా బడ్జెట్ కేటాయిస్తే ఇంకా 10 ఏళ్ల ఐన లెక్కలు తేలవని, బీసీలను మోసం చేయాలని చూస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని తెలిపారుఈ కార్యక్రమంలో కోహెడ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మంద సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





# యాదగిరిగుట్ట,స్వర్ణగిరి, భద్రకాళి ఆలయం యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం



**- హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్.**

హుజురాబాద్ జూన్ 20 (తెలంగాణ పత్రిక)యాదగిరిగుట్ట,స్వర్ణ గిరి మరియు భద్రకాళి ఆలయం హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 27న కలదని హుజురాబాద్ డిపో నుండి ఉదయం 4:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:00 గంటలకు హుజురాబాద్ కి చేరుకోబడును , ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.1000/-, పిల్లలకు రూ.600/- గా నిర్ణయించబడినదని,వాటర్ మరియు అల్పాహారం సౌకర్యం కలదు . అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9441404841 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# ఎక్సైజ్ శాఖ భవనానికి భూమి పూజ...

**- పల్లెల్లో గంజాయి, మత్తు పదార్థాలు పాకకుండ ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చెయ్యాలి.**

**- గ్రామాలలో బెల్టు షాపులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశం.**

**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.**






దుబ్బాక, జూన్20(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎక్సైజ్ శాఖ మండల కార్యాలయ నిర్మాణానికి శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. పచ్చని పల్లెల్లో గంజాయి, మాద కద్రవ్యాలు వ్యాపించకుండా పేద ప్రజల జీవితాలు చెడిపోకుండా ఉండడానికి ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఏ గ్రామంలో కూడా ఒక్క బెల్టు షాపు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.ఎక్సైజ్ శాఖ కార్యాలయం భవన నిర్మాణం చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.

**- అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా అక్కు శ్రీనివాస్**

హుస్నాబాద్ జూన్ 20 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కోండి సప్త ఋషి,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రమాదేవి,కోశాధికారిగా డాక్టర్ సందీప్,గౌరవ అధ్యక్షుడు గా డాక్టర్ అక్కు శ్రీనివాస్,గౌరవ సలహాదారులుగా డాక్టర్ తిరుపతి,డాక్టర్ ధర్మ లతో పాటు మొత్తం 15 మంది వైద్యుల బృందం తో కార్యవర్గం ఎన్నిక జరిగింది,ఈ అసోసియేషన్ జూలై 2015 డాక్టర్ అసోసియేషన్ ప్రారంభం జరిగింది. ప్రతి రెండు సంవత్సరాల కి కార్యవర్గ మార్పు జరుగుతుందని వివిధ కార్యవర్గ తో పాటు సభ్యులు గా వైద్యులు రాజన్న,శ్రీకాంత్డ్డి,శ్రీనివాస్,విజయలక్ష్మీ,హరిప్రియ,శ్రీనివాస్,సురేష్ ,సంపత్,వాణి,లు కార్యవర్గం లో సభ్యులు అని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్ మీడియాకు తెలిపారు.



# అక్రమ రవాణా చేస్తున్న278 క్వింటల్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 20 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గం లోని చిరాగ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నాడు ఉదయం సుమారు 11:00 గంటలకు మద్గి గ్రామ శివర్ల లో గల ఆర్ టీ ఎ చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న, లారీ నెంబర్ కె ఎ 56- 7954 ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేసే రేషన్ బియ్యం కలవు. నేరస్తులు 1) కపిల్ తండ్రి నాందేవ్ నివాసం సీతాళగీర గ్రామం హుమ్నాబాద్ తాలూకా చిడుగుప్ప బీదర్ జిల్లా 585329. 2) సంతోష్ తండ్రి మాడెప్ప ఇరబాయి వయస్సు 34 సం, వృత్తి: వ్యాపారం, నివాసం ఇంటి నెంబర్ 45-1 బ్లాక్ వాల్మీకి టెంపుల్ రోడ్డు బీలకెర బీదర్ జిల్లా 585412. 3) విశాల్ తండ్రి శివ పుత్ర వయస్సు 30 సం వృత్తి డ్రైవరు నివాసం ఇంటి నెంబర్ 1-27/2 తలమడ్గి తాలూకా హున్మబాద్ తాలూకా చిడుగుప్ప బీదర్ జిల్లా 585329 ముగ్గురు కలిసి పఠాన్ చేరు హైదరాబాద్ పరిసర ప్రాంతల రేషన్ వినియోగ దారుల నుంచి తక్కువ ధరలకి కొనుగోలు చేసి అధిక దరలకు అమ్ముటకు సోలాపూర్ మహారాష్ట్ర కి జాతీయ రహదారి-65 గుండా అక్రమంగా ఎటువంటి రశీదు పత్రాలు లేకుండా రవాణా తరలిస్తుండగా పోలిస్ వారు మరియు సివిల్ సప్లాయ్ అధికారులు కలిసి వారిని పట్టుకొని లారీ మరియు 278 క్వింటల్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంబించానైనది. ఇట్టి రేషన్ బియ్యం విలువ. %=o%. 8,89600 కలదు అని కే. రాజేందర్ రెడ్డి యస్ ఐ చిరగ్పల్లి తెలిపినారు

# రైతులు సంతోషంగా ఉండడం చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

## - కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్



కొండపాక, జూన్ 20,(తెలంగాణ పత్రిక):భూభారతి రెవెన్యూ సదస్సు శుక్రవారం తిమ్మారెడ్డి పల్లిలో కొండపాక తహసీల్దార్ శ్యామ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ పాల్గొని రైతులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రైతుల పాలిట గుది బండగా మారిన ధరణి స్థానంలో భూభారతి రావడం రైతులకు ఎంతో మేలు జరిగిందని విజయ్ కుమార్ అన్నారు. రైతులు సంతోషంగా ఉండటం చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. తహసీల్దార్ శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 728 అప్లికేషన్స్ రైతుల నుంచి వచ్చాయన్నారు. సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తహసీల్దార్ శ్యామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆకారం సరోజ శ్రీనివాస్, దుంపలపల్లి శ్రావణ్, తిమ్మారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మం, జప్తినాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, నాగరాజు, ఎన్ఎస్యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాను, సంతోష్, కిషన్, మనోజ్ కుమార్ నాయకులు, కార్యకర్తలు, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానం నిషేధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న గ్రామాలు



కామారెడ్డి ,జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలోని రాజంపేట మండలంలోని గ్రామాలైన కొండాపూర్, గుడి తండా, షేర్ శంకర్ తండా గ్రామస్తులు ఇటీవల మద్యపానం నిషేధిస్తూ మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ గ్రామాలను ఆదర్శంగా తీసుకొని రాజంపేట మండలంలోని గుండారం గ్రామ పరిధిలోని మరో మూడు గ్రామపంచాయతీల గ్రామస్తులు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మద్యపానం నిషేధిస్తూ ఒప్పంద పత్రం రాసుకున్నారు. కొన్ని గ్రామాలు చిన్న గ్రామాలైన వారు తీసుకున్న నిర్ణయాలు చాలా గొప్పది. గ్రామంలో చుక్క కనబడితే చుక్కలే అంటూ పసందైన శిక్షలతో గ్రామాలు ముందుకొస్తున్నాయి. గ్రామాల్లో మద్యపానం నిషేధించడం అంత ఆశామాషి వ్యవహారం కాదని, వాళ్ల నిర్ణయాల వల్ల గ్రామాల్లో గొడవలు, అప్పులు, నేరాలు ప్రమాదాలు తగ్గుతాయని గ్రామస్తులు భావించి మంచి నిర్ణయం తీసుకున్నారువివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని గుండారం పరిధిలోని గ్రామ పంచాయతీలైన గుండారం, ఎల్లాపూర్ తాండ, నమితండ మూడు గ్రామస్తులు ప్రజలు గుండారం గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద శుక్రవారం సమావేశమై ఏకతాటిపై మూడు గ్రామాల్లో మద్యపాన నిషేధం అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మూడు గ్రామాలు కలిసి సమిష్టిగా ఒప్పంద పత్రం రాసుకున్నాయి. ఒప్పంద పత్రం రాసుకున్న వివరాల ప్రకారం మద్యపానానికి పూర్తిగా నిషేధిస్తూ తీర్మానం రాశారు. ఎవరైనా మద్యం అమ్ముతే లక్ష రూపాయలు జరిమానాలతో పాటు ఏడు చెప్పు దెబ్బలు విధించబడునని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే పట్టించిన వారికి రూ.20 వేల నగదు బహుమతి అందించబడునని తెలియజేశారు.

# నెలలో నిజామాబాద్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరుకు హామీ-మహేష్ గౌడ్,షబ్బీర్ అలీ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 20:నిజామాబాద్ నగరంలో పని చేస్తున్న జర్నలిస్టులందరికి నెలరోజుల్లోగా ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు..ఇండ్ల స్థలాల సాధన కోసం నిజామాబాద్ నుండి వెళ్లిన జర్నలిస్టులు శుక్రవారం వారిని కలిసి సుదీర్ఘంగా చర్చించారు. నివాస యోగ్యం కాని గుండారం గుట్టలు కాకుండా నగరానికి సమీపంలో నివాస యోగ్యం కలిగిన స్థలాలను జర్నలిస్టులకు ఇవ్వాలని చేసిన డిమాండ్ పట్ల మహేష్,షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారు.ఈ విషయమై వెనువెంటనే ఫోన్లో నిజామాబాదు కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డితో మాట్లాడారు.ఎట్టిపరిస్థితుల్లోనూ గుండారం భూములు జర్నలిస్టుల నివాస స్థలాల కోసం ప్రతిపాదించరాదని వారు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి మహేష్ గౌడ్,షబ్బీర్ అలీ సూచించారు.గుండారం భూములకు ప్రత్యామ్నాయ భూములను వెంటనే గుర్తించాలని కలెక్టర్ను ఆదేశించారు.జర్నలిస్టులకు అవసరమైన ఇండ్ల స్థలాలను ఎంపిక చేయడానికి రేపటినుంచే క్షేత్ర స్థాయిలో పరిశీలన మొదలు పెట్టాలని ఆర్డీఓ ను ఆదేశించారు మహేష్ గౌడ్, షబ్బీర్ అలీ.. ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్ల నిర్మాణం కోసం సహకరిస్తామని వారు మాట ఇచ్చారు.ఈ సంధర్భంగా జర్నలిస్టులు షబ్బీర్ అలీ, మహేష్ గౌడ్ కు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమం లో నిజామాబాదు జర్నలిస్టులు గణేష్,ప్రమోద్,బైస సంగీత,అనిత,శివప్రసాద్,నర్సింగ్,మోహన్,పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## - డిప్యూటీ తాసిల్దార్ పల్లవి రెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 19.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో. భూ సమస్యల పరిష్కారానికి గాను నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ పల్లవి రెడ్డి సూచించారు. వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సులో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి దరఖాస్తును డిప్యూటీ తహసిల్దార్ కు అందజేశారు, ఈ సందర్భంగా పల్లవిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.పలువురు రైతుల సమస్యలపై వచ్చిన వినతిపత్రాలను స్వయంగా స్వీకరించి వాటి పరిష్కారాలపై రైతులతో మాట్లాడారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వస్తున్న ఫిర్యాదులు, వినతి పత్రాలు స్వీకరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు, సర్వే నెంబర్లలో తప్పులుంటే, పాస్ పుస్తకాల్లో పేర్ల మార్పిడి, వంశపారంపర్య మార్పిడి తదితర అంశాలపై దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గిర్ధవార్ నాగేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ యాస అంజిరెడ్డి రైతులు ముద్దసాని జయపాల్ రెడ్డి జయసింహారెడ్డి ఏడుకొండలు సిద్ధిరాంరెడ్డి మొగిలిపాక నరసింహ సోమిరెడ్డి సుందర్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జిల్లాలో మాదక ద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి అన్ని శాఖలు కలిసి పనిచేయాలి..

## - మాదక ద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలను విజయవంతం చేయాలి.. : అదనపు. ఎస్పీ శ్రీ ఎ. సంజీవరావ్

సంగారెడ్డి కాంసెన్స ( తెలంగాణ పత్రిక) జూన్ 20 జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు తేది: 20.06.2025 నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని అదనపు. ఎస్పీ శ్రీ ఎ. సంజీవరావ్ తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 20-26 జూన్ వరకు వారోత్సవాలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేకంగా అన్ని శాఖలు కలిసి పని చేయాలని అన్నారు. విధ్యాసంస్థలలో, ఇతర పని ప్రాంతాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, వాటి వలన జరిగే అనార్ధల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు వారం రోజుల పాటు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్నీ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్.డి.ఓ రవిందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి వెంకరేశ్వర్లు, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావ్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ లు, ఉద్యాణవన శాఖ, మున్సిపల్ శాఖకు చేందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి




## - ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తాం.
## - సాధారపు సదానందం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ హుస్నాబాద్

అక్కన్నపేట జూన్ 20 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు గ్రామానికి చెందిన యువకులకు గ్రామ పెద్దలకు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ నిర్వహించే విధులు, రికార్డ్స్ గురించి శుక్ర వారం పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఏసీపి సాధారపు సదానందం హాజరై మాట్లాడుతూ ఫిర్యాదు ఎలా స్వీకరిస్తారు,కేసు నమోదు ఎఫ్ఐఆర్, ఒక వ్యక్తి పై కేసు నమోదు అయితే ఎన్ని రికార్డులలో అతని పేరు ఉంటుంది, పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ ఎలా జరుగుతుంది పోలీసులు నిర్వహించే విధులు పెట్రోల్ కార్, బ్లూ కోల్ట్స్, రైటర్, సెక్షన్ ఇన్చార్జి విధులు, డయల్ 100 కాల్ వస్తే పోలీసులు ఏ విధంగా సంఘటన స్థలానికి చేరుకుంటారు, ప్రజల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థి దశలో ఏదైనా కేసు

# హిందూ సామ్రాజ్య దినోత్సవం



## - చత్రపతి శివాజీ పట్టాభిషేకం మహెూత్సవం

ఆమనగల్లు 25 జూన్ 20 తెలంగాణ పత్రిక చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం శుభసందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూజనీయులు కమలానంద భారతి స్వామీజీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. శ్రీశైల మహా క్షేత్రంలో తేదీ 20 శుక్రవారం సాయంత్రం 4:00గంటల కి శ్రీశైల మహా క్షేత్రంలో మల్లికార్జున స్వామి భ్రమరాంబ దేవి ఆలయం ముందు భాగం నుండి ఈ కార్యక్రమం పూజ శ్రీ కమలానంద భారతి గారి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. దేవస్థానం ముఖద్వారం నుండి ప్రారంభం చేసుకుని శ్రీశైలం పురవీధులను నుండి శోభయాత్ర నిర్వహిస్తూ చివరకు శివాజీ స్ఫూర్తి కేంద్రం చేరుకొని, శివాజీ విశేష ప్రసంగము చేసుకొని, శివాజీ స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించి ముగించడం జరిగింది.

# విద్యార్థుల కోసం ఉదయం శ్రీగాధ నుండి బస్సు నడపాలని వినతి పత్రం అందజేసిన పర్ష హన్మండ్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి ఉదయం 8.30 నిమిషాలకు విద్యార్థుల కోసం బస్సు నడిపించాలని సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కి బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి పర్ష హన్మండ్లు వినతి పత్రం అందజేశారు ఈ బస్సు నడపడం వల్ల గంభీరావుపేట కాలేజీ , కేజీ టు పీజీ పాఠశాల, మోడల్ స్కూల్ దమ్మన్నపేట, వెళ్లే విద్యార్థులు శ్రీగాధ, కోలమద్ది, రాజుపేట, కొత్తపెల్లి ముచ్చర్ల,లింగన్నపేట, నుండి గతంలో 80 మంది దాకా వెళ్లేవారు ఇప్పుడు బస్సు నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురై విద్యను మధ్యలో ఆపేస్తున్నారు బస్సుసౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు, గతంలో కూడా ఇబ్బందులు ఎదురైతే మళ్లీ మీ దగ్గరికి వచ్చి వినతి పత్రం అందిస్తే బస్సును నడిపిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు అది అమలు కాలేదు ఇప్పటికైనా తమరు విద్యార్థుల



భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని బస్సును ఉదయం శ్రీగాద నుండి నడిచేలా చూడాలని కోరుతూ పర్ష హన్మండ్లు వినతి పత్రం అందించారు

# 16 వ వార్డులో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన సదస్సు

కోదాడ : జూన్ 20 (తెలంగాణ పత్రిక ప్రతినిది). 100 రోజుల కార్యాచరణ ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 16 వ వార్డులో తడి, పొడి, హానికర చెత్త పై అవగాహనతో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్, మాజీ వార్డ్ కౌన్సిలర్ కల్లూరి పద్మజ, మెప్మా సిబ్బంది, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి పార్టీని గ్రామాలలోని ఇంటింటికి ప్రచారం చేయాలి

కామారెడ్డి ,జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారుఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉప్పరీ రమేష్ మండల నూతన బీజేపీ కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.మండల ఉపాధ్యాయులుగా నరేందర్ రెడ్డి, ముదాం శ్రీనివాస్, అరిగే నర్సింలు, రామచంద్రం, ఏనుగు శ్యాం రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు గా అత్తిలి తిరుమలేశ్, పొన్నాల రంజిత్, కార్యదర్శులుగా స్వామి, బల్ల బాల్ లింగం, బోయిని హరిద్ర, రవీందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులుగా శ్వేత, కిసాన్ మోర్చా జైపాల్ రెడ్డి లకు బాధ్యతలు ఇస్తున్నట్టు తెలియజేయటం జరిగింది పార్టీ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ, పార్టీని మండలంలోని ప్రతి గ్రామంలో విస్తరించాలని సూచించారు

# ప్రైవేట్ పాఠశాల బస్సును ఢీ కొట్టిన ట్రక్కు.

సంగారెడ్డి జూన్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద సంయుక్త ప్రైవేటు పాఠశాల బస్సును ట్రక్కు ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. చౌరస్తా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ప్రైవేట్ పాఠశాల బస్సును వెనుక నుంచి వచ్చిన వేగంగా వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో మరో రెండు కార్లు కూడా ఢీకొన్నాయి. బస్సులో ఉన్న విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది సంగారెడ్డి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిరంతరం బస్సులు నడిపే విధానాన్ని మరియు పాఠశాల సిబ్బందికి కూడా చెప్పడం జరుగుతుంది కానీ ప్రైవేట్ వాహనాలు కూడా అదే విధంగా స్పీడుగా వస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. పెను ప్రమాణం తప్పడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకోవడం జరిగింది సంయుక్త పాఠశాల సంగారెడ్డి లోని ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటైనది. ఇలాంటి



అప్పుడు పలు జాగ్రత్తలు వహించి సిగ్నల్స్ వద్ద మంచి డ్రైవర్లను పెట్టాలని సంయుక్త స్కూల్ యాజమాన్యానికి తల్లిదండ్రులు తెలపడం జరిగినది.

# ఎస్సీబి నూతన ప్రెసిడెంట్ గా బ్రిగేడియర్ ఎస్.రాజీవ్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 20 తెలంగాణ పత్రిక : బోర్డు అధ్యక్షుడిగా పని చేసిన బ్రిగేడియర్ నంజుండేశ్వర బదిలీ పై వెళ్లడంతో ఆస్థానంలో కంటోన్మెంట్ బోర్డ్ నూతన అధ్యక్షుడిగా బ్రిగేడియర్ ఎస్.రాజీవ్ నియమించారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో మీటింగ్ హాల్ లో సాధారణ సమావేశం బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ ఏర్పాటు చేశారు..గతంలో కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడిగా పనిచేసిన బ్రిగేడియర్ నంజుండేశ్వర బదిలీ అవటంతో ఆయన స్థానంలో కంటోన్మెంట్ బోర్డు కు కొత్త అధ్యక్షుడిగా బ్రిగేడియర్ ఎస్.రాజీవ్ ను రక్షణ శాఖ అధికారులు నియమించారు.ఆయన చేత బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం జరిగిన బోర్డు సమావేశానికి బ్రిగేడియర్ ఎస్.రాజీవ్ అధ్యక్షతన ఏడు అంశాలు ఏజెండాతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు కీలక అంశాలు పై చర్చించి నిర్ణయాలు




తీసుకున్నారు.అనంతరం బ్రిగేడియర్ ఎస్.రాజీవ్ కు సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే,బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డ్ అధికారిలు పణి కుమార్, దేవేందర్,రాజ్ కుమార్,అని తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక

నేరేడుచర్ల జూన్ 20 (తెలంగాణ పత్రిక) పురపాలక సంఘాలలో 100 రోజుల అభివృద్ధి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 19వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 20.06.2025 శుక్రవారం నాడు 12వ మరియు 13వ వార్డులలో తడి చెత్త - పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం మరియు డెంగ్యూ అండ్ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించటం జరిగినది. 12వ మరియు 13వ వార్డుల పరిధిలో నిరుపేద మహిళలను గుర్తించి ఎస్ హెచ్ జి సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వండర్స్ లకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పి లు సర్వే నిర్వహించటం జరిగినది. అట్టి వార్డుకు సంబందించిన వాటర్ ట్యాంకుల ద్వారా సప్లై చేయు వాటర్ ని క్లోరిన్ టెస్టులు చేయటం జరిగినది. సెంటర్ నందు పబ్లిక్ టాయిలెట్ విజిట్ చేసి సమస్యలు మరియు రిపేర్ల గురించి తెలుసుకోవటం జరిగినది. హై స్కూల్ నందు కంపోస్ట్ యూనిట్ తయారు చేయటం జరిగినది. ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం నందు పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సభ్యులు, ఎస్ హెచ్ టి మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణి

గజ్వేల్, జూన్ 20,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకుమంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రజా ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందన్నారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కుకునూరుపల్లి ఎంపీడీఓ రాంప్రసాద్, పంచాయతి కార్యదర్శి స్వప్న, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, కాంగ్రెస్ నాయకులు పవన్, తిరుపతి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దేవతలకు అభిషేకం చేసి పూజలు నిర్వహించిన గ్రామ ప్రజలు

## - రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వన భోజనం

పరకాల నియోజకవర్గం జూన్ 20 తెలంగాణ పత్రిక వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలకు వెళ్లి కనకదుర్గమ్మ కొమ్మల లక్ష్మీనరసింహస్వామి గ్రామ దేవత బొడ్రాయి హనుమాన్ దేవాలయం పోచమ్మ పెద్దమ్మ ఆలయాల్లో అభిషేకం చేసి పూజలు నిర్వహించారు,వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అన్ని దేవతలకు నీటితో అభిషేకం చేసి అందరూ పిల్ల పాపలతో సంతోషంగా వన భోజనంలో పాల్గొన్నారు,భోజనాలు అంటే ప్రకృతిలో, ముఖ్యంగా చెట్ల నీడలో కలిసి భోజనం చేయడం. ఇది కార్తీకమాసంలో ఎక్కువగా ఆచరించే ఒక సంప్రదాయం. ఈ వన భోజనాల వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం, ప్రజల మధ్య బంధాలను, స్నేహాన్ని పెంచడం, ప్రకృతిని గౌరవించడం.కార్తీక మాసంలో ఎక్కువగా ఆచరిస్తారు.కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే, ఆరోగ్యం మెరుగుపడుతుందని, పాపాలు తొలగిపోతాయని నమ్మకం.ప్రకృతితో అనుబంధం:వన భోజనాలు చేయడం ద్వారా, ప్రకృతితో మనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రకృతిని సంరక్షించాల్సిన



అవసరాన్ని తెలుసుకుంటు.సామాజిక అనుబంధాలువన భోజనాల ద్వారా స్నేహితులు, బంధువులు కలిసి భోజనం చేయడం వలన బంధాలు బలపడతాయి.ఆరోగ్యకరమైన అలవాటు:వనభోజనాలలో భాగంగా ఉసిరి వంటి చెట్ల గాలి పీల్చడం, ఆరోగ్యానికి మంచిది. అని ఆనాటి పెద్దలు అనేవారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సగం అధ్యక్షులు చల్ల కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పులుగు తిరుపతిరెడ్డి, ఏపూరి నరేష్ రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, గట్టు రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే

కామారెడ్డి ,జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యార్థులు ఇష్టంతో చదివి గురువుల తల్లిదండ్రుల పెట్టుకున్న ఆశలను అధిక మార్కులు సాధించి నిజం చేసి మండలానికి జిల్లాకు పేరు తీసుకురావాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి సూచించారు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల బాలుర పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా రమణారెడ్డి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి గురువుల తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని విద్యలో రాణించి మండలానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి




నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ నుండి మద్దిశెట్టికి పిలుపు..

సత్తుపల్లి, జూన్ 20 (తెలంగాణ పత్రిక)భారత ప్రభుత్వ మాజీ సలహాదారు మినిస్ట్రీ ఆఫ్ ఎఫ్ఏఎఫ్ భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు, బీజేపీ జాతీయ నాయకులు శ్రీ రామ్ కుమార్ వాలియా ఫోన్ ద్వారా భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలుకి ఆహ్వానం పంపారు. జూలై 25 వ తేదీన న్యూ ఢిల్లీ లో బి ఎస్ ఎస్ ఎం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సభకు హాజరు కావాలని కోరారు. న్యూ ఢిల్లీలోని సప్దర్జంగ్ లో ఆర్య



సమాజ్ మందిర్ వేడుక జరగునుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షిణ శాఖ మంత్రివర్యులు రాజ్ నాథ్ సింగ్, ?ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి తీరత్ సింగ్ రావత్, ?బీజేపీ ఎంపీ, బీజేపీ జాతీయ కోశాధికారి నరేష్ భన్సల్, ?కేంద్ర మాజీ హెూమ్ మంత్రి ప్రకాశ్ జైస్వాల్, ?హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్, ?భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి శాంతి మానుగార్, బిజెపి ఎంఎల్ఏ లు, ఎంపీ లు పాల్గొనున్నట్లు భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పంపిణీ....

సత్తుపల్లి, జూన్ 20 (తెలంగాణ పత్రిక) పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిదిలోని వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళకు పట్టాలు పంపిణీ చేస్తుందని, గూడు లేని పేదలకు గూడు కల్పించటమే కాకుండా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,



సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, మట్టా చెన్నారావు, పింగుల సామ్యూల్ తదితరాలు పాల్గొన్నారు.

# రిలయన్స్ పెట్రోల్ బంక్ ప్రారంభం....

సత్తుపల్లి, జూన్ 20 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్డులో గల రిలయన్స్ పెట్రోల్ బంక్ ను శుక్రవారం బడుగు బలహీన దళిత గిరిజన వర్గాల ఆశాదీపం నిరంతర ప్రజాస్రామికుడు ఉచిత వైద్య ప్రదాత పేదోళ్ల ఆపద్బాంధవుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయుకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.ూూ